

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499


GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 114 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 23-04-2026 | పేజీలు :12 | వెల :03/-


ముంబైని చుట్టేసిన చెన్నై




# హరిత నీలి నగరంగా రాజధాని



- సీఎం చంద్రబాబుతో బిట్స్ పిలాని ప్రతినిధుల సమావేశం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సీఆర్‌డీఏ సమావేశం
- రాజధాని నిర్మాణంలో వివిధ ప్రతిపాదనలపై చర్చ
- హరిత, నీలి నగరంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీపై మళ్లీ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై.. ఐకానిక్‌గా బ్రిడ్జి నిర్మించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.సీఎం చంద్రబాబుతో బిట్స్ పిలాని ప్రతినిధులు గురువారం సమావేశం అయ్యారు.
- రాజధానిలో బిట్స్ పిలాని క్యాంపస్ పురోగతిపై చర్చ
- మూడు దశల్లో బిట్స్ పిలాని అమరావతి క్యాంపస్ నిర్మాణం
- 10 వేల మంది విద్యార్థులు చదువుకునేలా క్యాంపస్ నిర్మాణం

## లిసా గిల్ కు 'సీఎం' శుభాకాంక్షలు



'ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయ మూర్తిగా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు నా హృదయపూర్వక అభినందనలు. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. జస్టిస్ గిల్ తన సుదీర్ఘ కెరీర్‌లో సివిల్, క్రిమినల్, న్యాయ వ్యవస్థ పట్ల తనకున్న నిబద్ధతతో ఎంతో గౌరవాన్ని సంపాదించుకున్నారు. జస్టిస్ లిసా గిల్ చట్టబద్ధమైన పాలనను కాపాడుతూ.. విజ్ఞతతో, చిత్తశుద్ధితో న్యాయాన్ని అందిస్తూ.. స్ఫూర్తి_దాయకమైన, ప్రభావ వంతమైన పదవీకాలాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను' అని రాసుకొచ్చారు. లిసా గిల్ నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నియామకం హైకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈనెల 24న పదవీ విరమణ చేయనున్నారు. 25 నుంచి జస్టిస్ లిసా గిల్ హైకోర్టు సీజేగా వ్యవహరించనున్నారు.

## జల వనరుల ప్రణాళిక సిద్ధం చేయండి

జలధార– జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో గ్రామ నీటి వనరుల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామీణ నీటి వనరుల సమగ్ర అభివృద్ధి, క్షేత్రస్థాయి పర్యవేక్ష సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రణాళికలను సిద్ధం చేసి ఆమోదించిన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రతి గ్రామంలోని చెరువులు, కుంటలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. నిల్వ సామర్థ్యాన్ని వార్ప్ పోర్టల్ ద్వారా తెలుసుకోవాలన్నారు.



## ఘనంగా భగీరథ జయంతి

పట్టణంలోని కసాపు రం రోడ్డులో ఉన్న భగీరథ మహర్షి విగ్రహం వద్ద గురువారం ఉప్పర (సగర) సంఘం ఆధ్వర్యలో నిర్వహించిన జయంతి వేడుకలలో జనసే న పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆ పార్టీ నియోజకవర్గస మన్వయ కర్త వాసగిరి మణికంఠ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని కసాపు రం రోడ్డులో ఉన్న భగీరథ మహర్షి విగ్రహం వద్ద గురువారం ఉప్పర (సగర) సంఘం ఆధ్వర్యలో నిర్వహించిన జయంతి వేడుకలలో జనసే న పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆ పార్టీ నియోజకవర్గస మన్వయ కర్త వాసగిరి మణికంఠ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సంఘం పట్టణ అధ్యక్షుడు గంగన్న, సభ్యులు సాగర్, శ్రీనివాస్, ఏఎస్ఐ శ్రీనివాసులు, రమేష్, న్యాయవాది నాగశేషు, జనసేన నాయకులు బండి శేఖర్, పవర్ శేఖర్, ఆటో రామకృష్ణ, సుంకర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పన్ను కోసం పరుగులు



ఆస్తి పన్ను చెల్లింపుల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు శాతం రిబేట్‌కు మంచి స్పందన వస్తోంది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఆస్తి పన్ను చెల్లించేందుకు ప్రజలు ముందుకొస్తున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి మరీ పన్నులు చెల్లిస్తుండటంతో ప్రభుత్వానికి ఆదాయం అమాంతంగా పెరుగుతోంది. ఏప్రిల్ 30వ తేదీలోగా 2026-27 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లించే వారందరికీ ఐదు శాతం తగ్గించి వసూలు చేస్తామని అధికారులు వెల్లడించారు.ఆస్తి పన్ను చెల్లింపులపై రాయతీ అవకాశం ప్రజల్లో నగర కార్పొరేషన్ అధికారులు చైతన్యం పెంచారు. ఈ చైతన్యంతో కర్నూలు నగర పాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద పన్నుల చెల్లింపునకు రద్దీ రోజురోజుకు పెరుగుతోంది.

## చిన్న నౌకలనూ కాల్చేయండి –ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ సైన్యానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధిలో మందుపాతరలను అమరస్తున్న ఇరాన్ నౌకలపై దాడులు చేయాలని ఆదేశించారు. ఆ పడవలు ఎంత చిన్నవైనా సరే, వాటిని కాల్చేసి, వాటిల్లోని సిబ్బందిని మట్టుబెట్టాలని అమెరికా నౌకా దళానికి సూచించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ సైన్యానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధిలో మందుపాతరలను అమరుస్తున్న ఇరాన్ నౌకలపై



దాడులు చేయాలని ఆదేశించారు. ఆ పడవలు ఎంత చిన్నవైనా సరే, వాటిని కాల్చేసి, వాటిల్లోని సిబ్బందిని మట్టుబెట్టాలని అమెరికా నౌకా దళానికి సూచించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు.

## పిఠాపురం ప్రొటోకాల్ అంశం తీరుపై సీఎం ఆగ్రహం



పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సీఎం మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీల్లో ఫొటోల ప్రాధాన్యం కోసం ఘర్షణ పడటం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు.

## జగన్‌కు టీటీడీ షోకాజ్ నోటీసులు



పులివెందుల పర్యటనకు వచ్చిన మాజీ సీఎం జగన్‌కు వేద ఆశీర్వచనం అందించిన అర్చకులకు టీటీడీ అధికారులు షోకాజ్ నోటీసులు అందించారు. పులివెందుల పర్యటనకు వచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వేద ఆశీర్వచనం అందించిన అర్చకులకు టీటీడీ అధికారులు షోకాజ్ నోటీసులు అందించారు. ఇద్దరు ఒంటిమిట్ట కోదండరామాలయ అర్చకులతో పాటు రాజంపేట మండలం బోయినపల్లిలోని వేంకటేశ్వర ఆలయ సిబ్బంది పులివెందులలోని జగన్ నివాసానికి వెళ్లారు. టీటీడీ పరిపాలన అధికారుల నుంచి ముందస్తుగా ఎలాంటి అనుమతి తీసుకోకుండానే అర్చకులు అత్యుత్సాహం ప్రదర్శించారు.

## సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను వదిలే ప్రసక్తే లేదు -మంత్రి సవిత

అమరావతి, ఏప్రిల్ 23: హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబసభ్యులను, జడ్జిలను బెదిరించాలని చూడటం మాజీ సీఎం జగన్‌కు అలవాటని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం అయితే హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబసభ్యులను, జడ్జిలను కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే చూశామని మంత్రి తెలిపారు.



## నేడు బండి ఆత్మకూరులో ఎక్స్ రే హ్యాండ్ సెట్ ఏర్పాటు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 23 :**

బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మొబైల్ హ్యాండ్ సెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారులు భావన రెడ్డి సబిత, పేర్కొన్నారు. ఈ మొబైల్ హ్యాండ్సెట్ ప్రోగ్రాం ఒకరోజు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. స్త్రీ,పురుషులు ఎక్స్ రే హ్యాండ్ సెట్ ను వినియోగించుకోవాలని కోరారు. 14 సంవత్సరములు పైబడిన స్త్రీ పురుషులకు రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉంటే అలాంటి వ్యక్తులందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎక్స్ రే హ్యాండ్సెట్టు ప్రోగ్రాం ఒకరోజు మాత్రమే ఉంటుందని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

## ఎండదెబ్బకు ఉపాధి కూలీ మృతి

**మద్దయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి.**

**పని ప్రదేశాల్లో సౌకర్యాల కల్పనలో వైఫల్యంపై 'బికేయంయు' ఆగ్రహం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లిన కుమ్మరి పెద్దమద్దయ్య (73) వడదెబ్బతో మృతి చెందడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మద్దయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధి పనులు ప్రారంభమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. బుధవారం ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో పని చేస్తూ పెద్దమద్దయ్య ఒక్కసారిగా వాంతులు చేసుకుని కుప్పకూలిపోయారు. తోటి కూలీలు ఆయనను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. పని ప్రదేశాల్లో కనీసం తాగునీరు, నీడ కోసం చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించకపోవడం వల్లే ఈ ప్రాణ నష్టం సంభవించిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్దయ్య కుటుంబానికి భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు.

## విద్యా , వైద్యం మే కాదు గ్రామాల అభివృద్ధికి సహాయ పడుతున్న మిద్దె కుటుంబం





**పాణ్యం ఏప్రిల్ 23 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని కవులూరు గ్రామంలో ఆర్ఓ ప్లాంట్ శుద్ధ నీటి కేంద్రాన్ని ప్రారంభించిన శాంతిరాం విద్యా సంస్థల ఎండీ మిద్దె శివ రామ్ కవులూరు గ్రామానికి చెందిన దేవదత్తు గ్రామ ప్రజల కొరకు మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు కోసం కోరడంతో శాంతిరాం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ శివరాం సహకారంతో నిర్మించి త్రాగు నీటిని అందుబాటులోకి తెచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,అయ్యపు రెడ్డి,రాజు నాయుడు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్ కట్టుదిట్టం









**నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పట్టణంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ అనుమా నాస్పద వాహనాల తనిఖీలు చేపడు తున్నారు. బుధవారం రాత్రి కర్నూలు తాలూకా సిఐ తేజ మూర్తి ఆధ్వర్యంలో కర్నూలు కొండారెడ్డి బురుజు నుండి కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్ , పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. 14 బ్లూ కోల్ట్స్ బృందాలు మరియు 4 క్యూఆర్టీ బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజి బుల్ పోలీసింగ్ చేపట్టాయి. రాత్రి 11:00 గంటల తర్వాత షాపులు మూసివే యిస్తున్నారు. అనవసరంగా బయట తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రజలు పోలీ సులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్112/100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# నంద్యాల పెద్ద చెరువు అభివృద్ధికి కార్యాచరణ ప్రారంభం







**త్వరలో ప్రజలకు 2.5 కి.మీ. వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి.**

**గ్రీనరీ, పగోడాలతో చెరువు సుందరీకరణ.**

**కట్ట రక్షణకు ఫెన్సింగ్, బౌండరీ ఏర్పాటు.**

**700 ఎకరాల చెరువు నంద్యాలకు కీలక ఆస్తి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని పెద్ద చెరువును సమగ్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం వాటర్ రిసోర్సెస్ శాఖ అధికారులతో కలిసి చెరువు పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చెరువు చుట్టూ సుమారు 2.5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాక్‌ను సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు పరిసరాల్లో గ్రీనరీని పెంపొందిస్తూ, షేడ్ పగోడాలు ఏర్పాటు చేసి అందమైన వాతావరణాన్ని సృష్టించేందుకు బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. చెరువు కట్టను ఆక్రమణల నుంచి రక్షించేందుకు బౌండరీ ఫిక్సింగ్, ఫెన్సింగ్, ట్రెంచెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కట్టను శాశ్వతంగా సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే సివిల్ పనులను పూర్తి చేసి, వర్షాలు ప్రారంభమైన వెంటనే విస్తృతంగా మొక్కలు నాటి గ్రీనరీని పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పాలేరు వాగు, చామ కాలువలతో అనుసంధానమై సుమారు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పెద్ద చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తే, నంద్యాల పట్టణానికి ఒక విలువైన ఆస్తిగా మారుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ శివ శంకర్ రెడ్డి, కేసి కెనాల్ డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో కల్చరల్ వీక్ కార్యక్రమం






**ఆకట్టుకున్న బాలికల నృత్యప్రదర్శన**

**సాంప్రదాయ దస్తులు ధరించిన బాలికలతో ఉపాధ్యాయులు**

**దొర్నిపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడుస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కల్చరల్ వీక్ కార్యక్రమాన్ని హెచ్ఎం చెన్నకేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎంఈఓ-రామచంద్రయ్య హాజరైనట్లు హెచ్ఎం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకుచదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించాలన్నారు. వీటివల్ల భవిష్యత్లో ఉన్నత చదువులకు ఎంతగానో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయన్నారు. బాలికల కూచిపూడి, భరతనాట్యం, పంజాబీ, క్లాసిక్, వెస్టర్న్ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ విజయ్, పీడీ దేవేంద్ర, ఉపాధ్యాయులు రవిప్రకాశ్, మౌలాలి, రమణ, పుల్లయ్య, చెన్నయ్య, ఇమామ్, విశ్వనాధ్ రెడ్డి, మల్లికార్జున, మురళీ. కవిత.




అతితాశ్యామల. సరస్వతి, యాసిన్బాబు, నరసింహ. చంద్రశేఖర్రావు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురంలో పోషణ పక్వాడ పక్షోత్సవాలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 23:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్వాడ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి మాట్లాడుతూ పసి పిల్లలకు తొలి ఆరు సంవత్సరాలు అత్యంత కీలకమని పిల్లలు నిరంతరం సంభాషణ ప్రేమాభిమానాలను తల్లిదండ్రులు అందించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యమే భవిష్యత్తుకు బలం చేకూరుతుందని అన్నారు. జంక్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ పిల్లల ఆరోగ్యానికి సాంప్రదాయ బద్ధకమైన ఇంటి ఆహారాన్ని అందించాలని అన్నారు. పసిపిల్లలకు చరవాణిలకు దూరంగా ఉంచాలని, అధిక స్క్రీన్ టైమింగ్ వల్ల పిల్లల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుంది అన్నారు. వాటి బదులు పాటలు సంభాషణలు కథల ద్వారా పిల్లలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయని, ఈ విషయాన్ని గుర్తించుకొని పిల్లల తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. మొదటి రెండు సంవత్సరాల్లో 80 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని, ఇందుకు పునాది అంగన్వాడి కేంద్రాలేనని అన్నారు. పోషణ పక్వాడా కేంద్రాల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వరి ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సూర్యకుమారి, కోమలి, వినోలియ,రమాదేవి, అంగన్వాడీ టీచర్లు బాలమ్మ, రుక్సాన,ఆనందమ్మ, సునీత, వసంత,రవణమ్మ, రేష్మ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



భగీరథ మహర్షి పట్టుదల నుండి అందరూ స్ఫూర్తి పొందాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని భగీరథ చిత్రపటానికి డిఆర్ఓ, సగర ఉప్పర సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సగర (ఉప్పర) వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్ ఉప్పరి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గోవర్ధన్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, హాస్టల్ వార్డెన్ ఇంచార్జ్ డి.మునిరాజు, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ షబ్బీర్, నంద్యాల అసెంబ్లీ సంఘం అధ్యక్షుడు బి.బాలాజీ, యువజన సంఘం అధ్యక్షుడు యు.హరికిరన్, డా.గురు ప్రసాద్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భగీరథ మహర్షి గంగను భూమిపైకి తీసుకువచ్చిన పట్టుదల, జల సంరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, ఆయన త్యాగనిరతి ఆదర్శనీయమని కొనియాడారు. కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని యువత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేపడుతున్న కార్యాచరణను పూర్తిస్థాయి ఫలాలు వారికి అందేలా నిరంతరం కృషి చేస్తామన్నారు. విద్యార్థులు భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు.

# నంద్యాల ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. మంత్రి ఫరూక్ స్వయంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. వడ్డించిన ఆహార పదార్థాల రుచిని, నాణ్యతను పరీక్షించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని తెలిపారు. భోజనం చేస్తున్న సమయంలో మంత్రి ఫరూక్ విద్యార్థినులతో ముచ్చటించారు. పాఠశాలలో అందుతున్న విద్యా సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, డీఈవో జనార్దన్ రెడ్డి, నిత్యానంద రాజు , విజయ కుమారి, శంకర్ ప్రసాద్, బ్రహ్మం నాయక్, శంకర్ రెడ్డి, హెచ్ఎం చిత్రలేఖ , లక్ష్మీదేవి, ఉర్దూ డిఐ అస్మద్దీన్, కాంట్రాక్టర్ రవి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతికి సన్మానం

**అభినందించిన తల్లిదండ్రులు అధ్యాప బృందం**



**సంగారెడ్డి, పఠాన్ చెరు, ఏప్రిల్ 23**

పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల,మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాలలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా టీచర్, తల్లిదండ్రుల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసినందుకుగాను,ఎంజేపీ ప్రిన్సిపా ల్ స్రవంతిని తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందం,ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉత్తమమైన అధ్యాపక బృందంతో విద్య జరుగుతుందని,విద్యార్థుల కృషి అధ్యాపకుల మార్గదర్శకత్వంతో సహాయ సహకారంతో విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రుల సహకారంతో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖలక్ష్మి,వార్డెన్ శ్రీధర్, అధ్యాపకులు,దశరథ్, దేవయ్య, అనిల్, శివశంకర్,రాజ్ కుమార్, హుస్సేన్, రాజస్వామి,మాధురి మౌనిక,శ్రీ లక్ష్మి,త్రివేణి,వినయ్ విష్ణు వర్ధన్, హుస్సేన్, క్రాంతి శ్రీకాంత్, నర్సింలు,ప్రశాంత్, మహేందర్, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో 51 హెక్టార్ల అరటిపంట నష్టం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో బుధవారం సాయంత్రం. ఈదురు గాలులతో కురిసిన వర్షానికి 51 హెక్టార్లలో అరటిపంట దెబ్బతిన్నట్లు ఉద్యానశాఖ అధికారి బి. హరేంద్ర తెలిపారు. గురువారం మండలంలోని తిమ్మాపురం, బుక్కాపురం, తమ్మడపల్లె గ్రామాల్లో ఈదురు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారు. మండలంలో 51 హెక్టార్ల విస్తీర్ణంలో అరటి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు.ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

# అరటి రైతులను ఆదుకోవాలి

**మహానంది, పల్లె వెలుగు**




మహానంది మండలంలో అకాల వర్షాలు, ఈదురు గాలులతో నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రాజేశ్వరయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో బుధవారం సాయంత్రం అరటి రైతులకు అకాల వర్షం అపార నష్టాన్ని కలిగించిందన్నారు.అరటి రైతుల వెన్నుముక ఇరిసిందని తెలిపారు.అసలే రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టాలు ఉన్న రైతులకు దాదాపు 100 ఎకరాలు అరటి నేలకో రిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు అరటి రైతులకు నష్టపరిహారం రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. అధికారులు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపోరహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పి రాజు. సీపీఐ మండల కార్యదర్శి సామేలు పాల్గొన్నారు.

# తగ్గిన సిద్దేశ్వర స్వామి ఆలయ భూములఆదాయం

వేలం పాటలు నిర్వహిస్తున్న దేవాదాయ అధికారులు



దొర్నిపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని కొండాపురంగ్రామంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన మాన్యం భూములకు బుధవారంఈఓ బాలచెంచన్న కౌలువేలం పాటలు నిర్వహించారు. ఆలయానికి చెందిన 29.93 ఎకరాలకు వేలంపాట నిర్వహించగా రూ.4.36 లక్షలకు వేలం పాడి రైతులు, కౌలుకు దక్కించుకున్నారు. గతేడాది రూ.5.55 లక్షలకు కౌలు జరిగింది. దీంతో గతేడాదితో పోలిస్తే రూ.1.19 ఆదాయం తగ్గింది. కార్యక్రమంలో ఓంకారక్షేత్రం ఈఓ నాగప్రసాద్, సొసైటీ చైర్మన్ సిద్ధిసత్యనారాయణ, శివారెడ్డి, డీలర్ శివుడు, నాగలింగేశ్వరరెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేంద్ర ప్రభాకర్రెడ్డి. క్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులకు నోటీసులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 23:

బండి ఆత్మకూరు లోని రెండు పెట్రోల్ బంకులకు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ నోటీసులు జారీ చేయమని తాసిల్దార్ పద్మావతమ్మకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం మధ్యాహ్నం లోని మండల కేంద్రంలోని రెండు పెట్రోల్ బంక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోల్ బంకులో సిబ్బంది ప్రవర్తన మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో ఆర్డిఓ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ పద్మావతమ్మను ఆర్డిఓ ఆదేశించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో పెట్రోల్ కొరత ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు పెట్రోల్ బంకులను పరిశీలించారు. పెట్రోలు సమృద్ధిగా ఉండటంతో వినియోగదారులు ఆందోళన చెందవద్దని ఆర్డిఓ స్పష్టం చేశారు.

# సింగవరంలో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

బండిఆత్మకూరు పల్లెవెలుగు ఏప్రిల్ 23 :



ప్రశాంతమైన గ్రామాల్లో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని సింగవరం గ్రామంలో ప్రజలకు పోలీస్ శాఖ తరపున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూచిన్న చిన్న సమస్యలకు ఘర్షణ పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. సమస్యలు ఉంటే నేరుగా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని చర్యలు తీసుకుంటామని కోరారు. గ్రామాల్లో ప్రశాంతత వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సింగవరం గ్రామస్తులకు సూచించారు. చట్టాన్ని చేతిలో తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీజేపీ పార్టీ ప్రతినిధి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రియాజ్ బాషా, బిఎస్పీ పార్టీ ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి పార్టీ ప్రతినిధి శివరాం రెడ్డి, వైఎస్సార్సీపీ పార్టీ ప్రతినిధి సాయిరామ్ రెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఎటువంటి అనుమానాలు, సందేహాలు ఉన్నట్లయితే తమ పరిధిలోని బిఎల్ఓ లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామన్నారు.

# రికార్డులకు మించి రిజిస్ట్రేషన్లు -భూ వివాదంలో వాస్తవాలేమిటి

ఉయ్యాలవాడ సర్వే నెంబర్ 444పై రెవెన్యూ అధికారుల వివరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలోని సర్వే నెంబర్ 444కు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతున్న భూ వివాదంపై రెవెన్యూ రికార్డుల ఆధారంగా స్పష్టత వచ్చింది. సదరు సర్వే నెంబర్లో ఉన్న భూమి కంటే ఎక్కువ విస్తీర్ణానికి రిజిస్ట్రేషన్లు జరగడం, రీ-సర్వే అనంతరం హక్కుదారుల అనుభవాన్ని బట్టి మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. వివాదానికి నేపథ్యం రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉయ్యాలవాడ గ్రామం సర్వే నెంబర్ 444లో మొత్తం 2.30 ఎకరాల విస్తీర్ణం ఉంది. అయితే, ఈ భూమిపై ఇద్దరు వ్యక్తులు తమకున్న హక్కుల కంటే ఎక్కువ విస్తీర్ణానికి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం గమనార్హం: అనకల పుల్లయ్య: 2002లో సుబ్బలక్ష్మమ్మ నుండి 2.00 ఎకరాలకు రిజిస్టర్ చేయించుకున్నారు. జి.వి. మద్దయ్య: 1995లో వెంకటస్వామి నుండి 2.00 ఎకరాలకు రిజిస్టర్ చేయించుకున్నారు. మొత్తం ఉన్న భూమి 2.30 ఎకరాలే అయినప్పటికీ, ఇద్దరూ కలిసి 4.00 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు కలిగి ఉండటం ఈ వివాదానికి మూల కారణమైంది. రీ-సర్వే మరియు ప్రస్తుత పరిస్థితి 2022-23లో జరిగిన రీ-సర్వే సమయంలో సదరు భూమిలో 10 సెంట్లు అదనంగా తేలడంతో మొత్తం విస్తీర్ణం 2.40 ఎకరాలకు చేరింది. క్షేత్రస్థాయి పరిశీలన మరియు హక్కు అనుభవాన్ని బట్టి అధికారులు భూమిని ఈ క్రింది విధంగా గుర్తించారు: జి.వి. మద్దయ్య: 1.36 ఎకరాల విస్తీర్ణంలో హక్కు అనుభవం కలిగి ఉన్నారు. అనకల పుల్లయ్య: 1.04 ఎకరాల విస్తీర్ణంలో హక్కు అనుభవం కలిగి ఉన్నారు. ఈ క్రమంలోనే అనకల పుల్లయ్య తన అనుభవంలో ఉన్న 1.04 ఎకరాలకు మ్యుటేషన్ కోరగా, గతేడాది జూన్ 25న ఫారం-8 ద్వారా ప్రక్రియను పూర్తి చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. తప్పుడు ఆరోపణలు వద్దు మద్దయ్య కుమారుడు మల్లికార్జున తన తండ్రి పేరిట 1.50 ఎకరాలు, తల్లి పేరిట 1.00 ఎకరం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 446లో అసైన్మెంట్ పట్టా పొంది ఉన్నారు. అయినప్పటికీ, పుల్లయ్య అనుభవంలో ఉన్న భూమిలో తనకు 0.64 సెంట్లు రావాలని మల్లికార్జున చట్ట విరుద్ధంగా కోరుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ విషయమై గ్రామ రెవెన్యూ అధికారి, తలారులపై చేసిన ఆరోపణలు వాస్తవం కాదని అధికారులు తేల్చిచెప్పారు. దీనిపై ఇప్పటికే 2025 అక్టోబర్ 1న ఎండార్స్మెంట్ కూడా జారీ చేసినప్పటికీ, పదే పదే తప్పుడు ప్రచారం చేయడంపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# మహానందిలో వైభవంగా గంగాదేవి పుష్కరోత్సవ వేడుకలు









మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో గంగాదేవి పుష్కరోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురువారం వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకొని గంగా పుష్కరోత్సవ వేడుకలను వేద పండితులు వేదమంత్రాలతో నిర్వహించారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో, ఏఈవో మధుచే వేద పండితులు రవిశంకర అవధాని బృందం గణపతి పూజ,పుణ్యాహవాచనం చేసి గంగాదేవికి షోడశ ఉపచారాలు పూజలు చేశారు.కోనేరులో పంచామృతాలు,వివిధ చూర్ణములు,పసుపు, కుంకుమ,గంధము,విభూతి, పన్నీరు,పుష్పములు, పరిమళ ద్రవ్యాలతో అభిషేకం చేసి అలంకార హారతులు సమర్పించి, గంగాదేవితో కలిసి సంకల్పస్నానాలను లోకకళ్యాణార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నీటి వనరుల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయండి

**ఆమోదం వెంటనే పనుల గ్రౌండింగ్‌కు ఆదేశాలు.**
**ప్రతి మండలంలో ఉత్తమ కాస్కేడ్ చెరువు అభివృద్ధి లక్ష్యం.**
**ఉదయం 6 గంటల నుంచే క్షేత్రస్థాయి తనిఖీలు**
**జియో ట్యాగింగ్ ఫోటోలతో పనుల నిర్ధారణ తప్పనిసరి.**
**ప్రతి గ్రామంలో కనీసం రెండు పనులు ప్రారంభించాలి.**
**సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రగతిని తీసుకురండి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జలధారజలహారతి కార్యక్రమం కింద నంద్యాల జిల్లాలో గ్రామ నీటి వనరుల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు వాటర్ రిసోర్స్ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, గ్రామీణ నీటి వనరుల సమగ్ర అభివృద్ధి, పనుల వేగవంతమైన అమలు మరియు క్షేత్రస్థాయి పర్యవేక్షణపై సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. గ్రామ స్థాయి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసి, ఆమోదించిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు. గ్రామ నీటి వనరుల ప్రణాళికకు ప్రాధాన్యం. ప్రతి గ్రామంలో ఉన్న చెరువులు, కుంటలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి, వాటి నిల్వ సామర్థ్యాన్ని 'వార్మ్స్' ( డబ్ల్యూ ఏ ఆర్ ఎం ఎస్) పోర్టల్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ఫామ్ పాండ్స్, పర్కోలేషన్ ట్యాంక్స్ వంటి నీటి సంరక్షణ నిర్మాణాల సమాచారంతో పాటు భూగర్భ జలమట్టంలో వచ్చిన మార్పులను నమోదు చేసి, ఏపీ శాక్ మ్యాప్స్ ఆధారంగా సమగ్ర గ్రామ నీటి వనరుల ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రణాళికలను శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని కలెక్టర్ గడువు విధించారు. పనుల గుర్తింపు – వెంటనే గ్రౌండింగ్. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాటర్ రిసోర్స్ ఇంజనీర్లు, కన్సల్టెంట్లు సమన్వయంతో పనిచేసి కొత్త మరియు పునరుద్ధరణ పనులను గుర్తించి, అంచనాలు సిద్ధం చేసి ఎంపీడీఓ లాగిన్‌కు పంపాలని తెలిపారు. కలెక్టర్ ఆమోదం పొందిన వెంటనే తదుపరి రోజే పనులు ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. ఇతర జిల్లాలతో పోలిస్తే పనుల సంఖ్య తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాస్కేడ్ చెరువుల అభివృద్ధిపై దృష్టి ప్రతి మండలం, నియోజకవర్గంలో ఒక ఉత్తమ కాస్కేడ్ చెరువు అభివృద్ధి పనిని ఆదర్శంగా రూపొందించాలని సూచించారు. ఈ పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. క్షేత్రస్థాయి తనిఖీలు – కఠిన పర్యవేక్షణ. అధికారులు ఉదయం 6 గంటల నుండే క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. జియో ట్యాగింగ్‌తో కూడిన ఫోటోలను ఎన్‌జీఎస్ (ఎన్.ఆర్.జి.ఎస్) సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసి పనులు ప్రారంభమైనట్లు నిర్ధారించాలన్నారు. పనుల అమలులో వేగం – సమీక్షా సమావేశాలు. జిల్లాలో మంజూరైన పనులన్నీ త్వరితగతిన గ్రౌండింగ్ కావాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు పనులు ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం ఫీల్డ్ విజిట్లు నిర్వహిస్తూ, సాయంత్రం 6:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనితీరును సమీక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో మెరుగైన ప్రదర్శన అవసరం. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో జిల్లా వెనుకబడిన స్థానంలో వుందని, అందరూ సమన్వయంతో పని చేసి పనితీరును మెరుగుపరచాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో నీటి వనరుల సమర్థ వినియోగం, పనుల నాణ్యత మరియు వేగవంతమైన అమలుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మండల కేంద్రం రుద్రవరంలోకి నడవని ఆర్టీసీ బస్సులు





**ఇబ్బందుల్లో ప్రయాణికులు.**

**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారి శాల 4 రోడ్లకూడలికి ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దమ్మ జాతర ముగిసి మూడు రోజులు అవుతున్న నంద్యాల ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడంతో గ్రామానికి దాదాపు 2 కిలోమీటర్ల దూరంలో ఆర్టిసి బస్సులను నిలుపుతూ ఉండడంతో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు, ప్రయాణికులు ఎండలో నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అధికారులు బస్సులను అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలికి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# గృహ ప్రవేశ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవేంద్రప్ప







**ఆదోని (పల్లె వెలుగు) :**

టిడిపి సీనియర్ నాయకుడు గోనహాలు రంగన్న గృహప్రవేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కర్నూలు జిల్లా ఆలూరు మండలం, విరుపాపురం గ్రామం టిడిపి సీనియర్ నాయకుడు గోనెహలు రంగన్న గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా చైర్మన్ పాల్గొన్నారు, విరుపాపురం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, పూలమాలతో సత్కరించి స్వాగతం పలికినారు, గృహప్రవేశం తర్వాత కార్యకర్తలతో మన దేవేంద్రప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో పేదరకం నిర్మూలన దృష్టిలో పెట్టుకొని ప్రతి పేదోడికి సొంతంగా ఇల్లు ఉండాలని ఒక నినాదంతో ప్రభుత్వం పనిచేస్తుంది, దీనికి నిదర్శనమే మన గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉంది, అంతేకాదు టిడిపి ప్రతి కార్యకర్తలకు ఒక ఇల్లు ఉండాలని ఆ ఇల్లు పైన భారత జెండాతో పాటు తెలుగుదేశం జెండా ఎగరవేయాలని తెలిపినారు, దేశంలో ప్రతి పార్టీకి నాయకులు ఉంటారు కానీ తెలుగుదేశం పార్టీకి మాత్రం కార్యకర్తలే వెన్నెముకగా పనిచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సత్తా అని తన భావాన్ని వ్యక్తం చేశారు.


# పెట్రోల్ డీజిల్ కొరత సమస్యను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్


**కొలిమిగుండ్ల విలేకరి పల్లెవెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్ :-**



బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ ఇవాళ బనగానపల్లె పట్టణంలో పరిసరాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మండే కొలిమిలా ఉన్న ఎండల్లో ఒక్క లీటర్ పెట్రోల్ కోసం దాదాపుగా రెండు గంటలు ఎండలో పడిగాపులు గాసిన దొరకడం లేదు చివరికి పెట్రోల్ బంక్ యజమానులు నో స్టాక్ బోర్డు పెట్టి ప్రజలను తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నారు ఒకవైపు ఇంటెలిజెన్స్ వర్గాలు డీజిల్ పెట్రోల్ కొరత వస్తుందని చెప్పిన బూటకపు అబద్దాలతో పెట్రోల్ డీజిల్ కొరతలేదని ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేస్తా ఉన్నారు ఎన్నికల్లో మాది డబల్ ఇంజన్ సర్కార్ అని నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచుతామని అన్ని విషయాలు మేమే చూసుకుంటాం అని అచ్చేది ఆగే హై అని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేడు ప్రజలకు సచ్చేదినం తెచ్చింది రైతులు వ్యాపారస్తులు విద్యార్థులు యువకులు పెట్రోల్ కొరతతో ఎక్కడ బండ్లు అక్కడ ఆగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై తొందరగా నిర్ణయం తీసుకొని ప్రజలకు న్యాయం చేస్తారని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రజలను కలుపుకొని ఉద్యమంలోకి వస్తామని వారు హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విరుపాక్షి





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 23**

హొళగుంద మండలంలో వైఎస్ఆర్సీపీ నాయకుడు ఉగ్గాని చంద్ర కుమారుడి వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులను ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివన్న గౌడ్, అనుమప్ప, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జన గణనపై మూడు రోజులు శిక్షణ



**రుద్రవరం. పల్లె వెలుగు :**

జన గణన సర్వేపై మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మూడవ బ్యాచ్ మొదటిరోజు 2027 జన గణన సర్వేపై ట్రైనర్లు సయ్యద్ ఇద్రుస్ భాష, నరసింహయ్యలు శిక్షణకు హాజరైన ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్ల కు కుటుంబాల గుర్తింపులో భాగంగా విధి విధానాల పై శిక్షణను ఇచ్చారు.

# ఓ మనిషి క్రమ శిక్షణే కవచం -అదే నీ ప్రగతికి మార్గం

**పల్లె వెలుగు :**

ఓ మనిషి మంచి అలవాట్లు మంచి ఆలోచనలు మానవ జీవితానికి పునాదులు మంచి అలవాట్లు ఉజ్వల భవిష్యత్తుకు వారధి మానవీయతే నీకార్యచరణ అవుతేచరిత్రలో చిరస్మరణీయ వ్యక్తిగా నిలిచిపోతావు. నేడు నీవు వేసే అడుగురేపటి గమ్యానికి ముందడుగు భావి జీవితానికి దిక్సూచినేటి నీఅలవాట్లే రేపటి నీవ్యక్తిత్వానికిఆనవాళ్లుఅలవాటు ఏది ఉంటేభవిష్యత్తు అదే ఉంటుంది బ్రహ్మ మూహూర్తన మేల్కోవడం వ్యాయామం చేయడం యోగ ధ్యానం చురుకైన మనసుకు ఉత్ప్రేరకంగా నిలుస్తాయి. దీర్ఘకాలంలో కొనసాగితేనే ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి క్రమశిక్షణ కవచం లాంటిది ఆత్మవిశ్వాసం విజయానికి ఆయుధం లాంటిది. చెడును వదిలి మంచితో చెలిమి చేయాలి వంచన వైఖరి విడనాడాలి.మంచిని పెంచి మంచినిపంచాలి పరోప కారమే ప్రగతికి మార్గం కావాలి జనహితమే అభిమతంగా అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగాలికాలాన్ని వృధా చేయకుండా ముందుకు సాగిపో.. సమయపాలన సాఫల్యానికి పరమపద సోపానం.సోమరితనం వద్దు. చురుకుతనమే ముద్దు నీ చైతన్యమే నీవృద్ధికి ఆలంబన శరీరానికి వ్యాయామం ఆత్మకు మనోశాంతి నిర్ణయాలలో ధైర్య సాహసాలు నీజీవన సాఫల్యతకు సాధనాలు నిన్ను నీవు మంచి వైపు మలుచుకో జీవిత లక్ష్యాలను చేరుకోమంచి ఆలోచనలే రేపటి ప్రగతికి పునాదులు. బద్ధకాన్ని వీడితే భాగ్యంనీ చెంత చేరుతుంది. క్రమశిక్షణ పాటిస్తే కీర్తి నీవెంట ఉంటుంది. పట్టుదలే నీ అలవాటైతే కృషి సాధనే నీమార్గమైతే... విజయం చేరువవుతుంది. నిన్నటి తప్పులే నేడు నీకు పాఠాలు అవుతాయి. ఓటమియే నీకు అనుభవాన్ని ఇస్తుంది. అలవాట్లను మార్చుకో...నీ అదృష్టం మారుతుంది. రేపు అనే పదాన్ని వదిలి ఇప్పుడే అనే అలవాటు పెంచుకో....ఉన్నదానితో తృప్తి పడి ఇతరులకు సహాయం చేయు. సమయం నీఆస్తి వృథా చేయడం మానుకో. కాలాన్ని గౌరవించు. విజయం నిన్ను వరిస్తుంది.ఆలస్యం అమృతం విషం సమయ పాలనే గెలుపుకు నిచ్చెన పని కొరకు ప్రణాళిక వేసుకో. ప్రణాళిక ప్రకారం పని చేసుకో... పనియే దైవంగాప్రగతియే మార్గంగా జీవన శైలిని కొనసాగించు అభివృద్ధికి దారి దీపమై సమాజానికి వెలుగు దివ్వవై నిలిచి, చీకటిని పారదోలాలి.

**నేదునూరి కనకయ్య, అధ్యక్షులు తెలంగాణ**
**ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ కరీంనగర్**

# ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న డిప్యూటీ డిఈఓ

**డీఈఓ ను సస్పెండ్ చేయాలి ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు**




**ఆదోని (పల్లె వెలుగు) :**

ఆదోని పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న డిప్యూటీ డీఈఓనీ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకుండా విద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు పట్టణంలో విచ్చలవిడిగా విద్యార్థుల ఇంటికి వెళ్లి తమ పాఠశాలలో చేర్పించండి అంటూ ఇబ్బంది పెడుతున్న, పుస్తకాలు, టై బెల్టు పేర్లతో విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు డిప్యూటీ డీఈఓ తన కార్యాలయంలో ఉండకుండా ఎప్పుడు చూసినా అక్కడ ఉన్న ఇక్కడ ఉన్నానే చెప్తున్నారని నిర్ణత సమయంలో కార్యాలయంలో ఉండేలా చూడాలన్నారు రోజువారీగా అనేకమంది డిప్యూటీ డీఈఓ కోసం కార్యాలయంకు వచ్చి తిరిగి వెళ్ళిపోతున్న పరిస్థితికి కనబడుతుందన్నారు ప్రధానంగా డిప్యూటీ డిఈఓ ఇంటిని తన కార్యాలయం గా మార్చారని అక్కడే కార్యకలాపాలు సాగిస్తున్నట్లు రుజువులు ఉన్నాయన్నారు ఏ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన సంతకం చేయాలన్న సాయంకాలం తర్వాత ఇంటికి రమ్మని చెప్పడం దీన్ని వెనక ఉన్న అంతరం ఏంటి అని ప్రశ్నించారు జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీలకు అదనపు పని భారం తగ్గించాలి







**అంగన్వాడీలకు వేసవి సెలవులను ఇవ్వాలి.**

**కనీస వేతనం 26 వేల కు పెంచాలి సిఐటియు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని సిఐటియు అంగనవాడి వర్కర్స్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా సరోజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటమ్మ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ గోపాల్ తిప్పన,జె రామాంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వ అదనపు పనులు అప్ప చెప్పరాదని,వేసవి సెలవులు ఇవ్వాలి. ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ద్వారా జీవోను సాధించుకున్నామని అలాంటిది ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు సెన్సెస్ డ్యూటీ లు చేయాలని అంగన్వాడీలకు ఒత్తిడి చేయడం చాలా దారుణమని అన్నారు. కావున అంగన్వాడీలకు అదనపు పనులు అప్పజెప్పరాదని అధికారులకు కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరంలో పూర్తవుతున్న కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయడం లేదన్నారు కావున ఇప్పటికైనా కనీస వేతనం అమలు చేయాలని జీతం పెంచాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలపై కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి లు. లలిత రేణుక లక్ష్మీదేవి సరళ కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లులో ఘనంగా 'నారి-శక్తి వందన్'.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితా రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని పొదుపు ఐక్య సంఘం భవనంలో నిర్వహించిన "నారి-శక్తి వందన్" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించడం అభినందనీయమన్నారు.హాజరైన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు మహిళా రక్షణపై అవగాహన కల్పిస్తూ ఐ.పి.ఎస్ అధికారి విక్రాంత్ పాటిల్ గారు, సి.ఐ ఎం. చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు: కార్యక్రమంలో భారీ సంఖ్యలో పొదుపు మహిళలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. మహిళల గౌరవార్థం నిర్వహించిన ఈ వందన్ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పొదుపు సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అలరించిన భక్తి వేడుక ముద్దట మాగిలో గోపాల కృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 23**

మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఉదయం వేళల నుంచే పూజలు, హోమాలు, ప్రత్యేక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ హాజరై స్వామివారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రజలకు శాంతి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని అన్నారు. గ్రామ



ప్రజలు ఐక్యంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,



కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ సంజీవుడుగా నిలుస్తున్న మార్కెట్ చైర్మన్

**కేసముద్రం, ఏప్రిల్ 23**

ఎవరికైనా, ఎక్కడైనా సరే సమస్య వస్తే చాలు నేనున్నానంటూ ముందుండే కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి కల్వల గ్రామానికి చెందిన కందిపాటి వెంకన్న గత వారం రోజుల నుండి జ్వరంతో హాస్పిటల్ వెళ్ళగా డాక్టర్లు టెస్ట్ చేసి తనకు గులియన్ బరాసిస్ సింద్రోమ్ ఉందని గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ ఆర్ఎంఓకి ఫోన్ చేసి జాయినింగ్ చేయించారు. ట్రీట్మెంట్ కి వారి దగ్గర డబ్బులు లేనందున మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ సహాయంతో రూ.2.50 లక్షల ఎల్ఓసి ఇప్పించి ఒక ప్రాణాన్ని నిలిపిన నిజమైన ప్రజా నాయకుడు, పేదల పాలిట సంజీవుడులిగా" అయ్యాడు.



# మహిళల భద్రతే లక్ష్యం: 'మీ రక్షణ -మా బాధ్యత'





- బాల్య వివాహాలను రూపుమాపాలి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి
- ఓర్వకల్లులో ఘనంగా అవగాహన కార్యక్రమం కు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్

మహిళల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని, మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అన్నారు. గురువారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని పొదుపు భవనంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "మీ రక్షణ – మా బాధ్యత" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దవిద్యతోనే అభివృద్ధి సాధ్యం: ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో అక్కడక్కడా ఇంకా బాల్య వివాహాలు జరగడం విచారకరమన్నారు. ఆడపిల్లలకు విద్యను అందించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ శక్తివంతమైన చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగానే 'శక్తి యాప్' వంటి సాంకేతికతను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. అత్యవసర సమయాల్లో 112, 181, 1098, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను సంకోచించకుండా సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల సాధికారతే లక్ష్యం: పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఆత్మవిశ్వాసంతో కష్టపడి అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి పోలీస్ శాఖ తోడ్పాటు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కాల్వబుగ్గ రామేశ్వరం ఆలయ దొంగతనం కేసును ఛేదించి రికవరీ చేసిన ఎస్పీ గారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, గ్రామాల్లో కార్యకలాపాలను మరింత మెరుగుపరిచేందుకు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ లకు రూ. 15 వేల



విలువైన స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే అందజేశారు. అప్రమత్తంగా ఉండాలి: పొదుపు సంఘం అధ్యక్షురాలు విజయభారతి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, మహిళలు వీటిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ, కర్నూలు రూరల్ సి.ఐ చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు ఎస్సై సునీల్, మండల అధికారులు మరియు భారీ సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# హత్య కేసును గంటల వ్యవధిలోనే ఛేదించిన పోలీసులు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23, పల్లె వెలుగు

ఆళ్లగడ్డ పట్టణంలోని చాంద్ వీధిలో గురువారం కట్టుకున్న భార్య పుష్ప (30)ను హత్య చేసిన కేసు ను గంటల వ్యవధిలోనే పోలీసులు ఛేదించి. ముద్దాయి చెన్నయ్యను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పట్టణ పోలిస్టేషన్ ఆవరనంలో ఆయన మాట్లాడుతూ హత్య కేసులో ముద్దాయి బండి చెన్నయ్య కోసం గాలింపు చర్యలు చేపట్టి, హైవే లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. గంటల వ్యవధిలోనే కేసును చేదించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఐ నాగరాజరావు, ఎస్ఐ శ్రీనివాస గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్డ్ దొంగతన కేసు ఛేదనలో ప్రతిభ ఎస్సై, కానిస్టేబుల్‌కు అవార్డు

చేతుల మీదుగా ఎస్సై దిలీప్ కుమార్, కానిస్టేబుల్ సుధాకర్ కు అవార్డు.




హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 23

హొళగుంద మండలంలో జరిగిన బంగారు దొంగతన కేసును వేగంగా ఛేదించి నిందితులను పట్టుకుని బంగారాన్ని రికవరీ చేసినందుకు హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల మరియు కానిస్టేబుల్ సుధాకర్‌కు ఘన సత్కారం లభించింది. గురువారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా వారికి అవార్డు మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. కొత్తపేట గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న బంగారు దొంగతన ఘటనను పోలీసులు తక్కువ సమయంలోనే చేధించారు. నిందితులను గుర్తించి, దొంగిలించిన బంగారాన్ని పూర్తిగా రికవరీ చేయడంలో పోలీసు బృందం చురుకైన చర్యలు తీసుకుంది. వారి సేవలను ప్రశంసిస్తూ ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య పాల్గొని, హొళగుంద పోలీసు బృందాన్ని అభినందించారు. కేసును సమర్థవంతంగా పరిష్కరించినందుకు సంబంధిత అధికారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టిన హొళగుంద పోలీసులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# పన్నుల చెల్లింపునకు పెరుగుతున్న రద్దీ: కర్నూలు నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు




రూ.16.86 కోట్లు దాటిన వసూళ్లు

ముందస్తు చెల్లింపులపై 5% రాయితీకి ఆదరణ

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ఆస్తి పన్ను చెల్లింపులపై రాయితీ అవకాశం ప్రజల్లో చైతన్యం పెరగడంతో నగరపాలక కార్యాలయం, ప్రత్యేక కౌంటర్ల వద్ద పన్నుల చెల్లింపునకు రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటివరకు రూ. 16.86 కోట్లకు పైగా పన్నులు వసూలైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ముందస్తు చెల్లింపులపై ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం రాయితీని, బకాయిలు ఏకమొత్తంలో చెల్లింపులపై 50% వడ్డీ రాయితీని నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఏప్రిల్ 30 వరకే గడువు: కమిషనర్ ఆస్తిపన్ను బకాయిలపై ఏక మొత్తంలో చెల్లించిన వారికి 50% వడ్డీ రాయితీ అలాగే, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏక మొత్తంలో చెల్లింపులపై 5% వడ్డీ రాయితీ వినియోగించుకునే అవకాశం ఈనెల 30 వరకే. నగరపాలక నూతన, పాత కార్యాలయాలతో పాటు వివిధ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లకి పన్నుదారులు వెళ్లాలి. నగర ప్రజలందరూ సత్వరమే చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి.

# ఇరాన్ యుద్ధం వల్ల మూడు కోట్ల మంది పేదరికంలోకి.. ఐక్యరాజ్యసమితి హెచ్చరిక

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఏర్పడిన అంతరాయం వల్ల కోట్లాది మంది ప్రజలు పేదరికంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఏర్పడిన అంతరాయం వల్ల కోట్లాది మంది ప్రజలు పేదరికంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అధికారి అంచనా ప్రకారం.. ఇరాన్ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా 3 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికంలోకి వెళ్లే ప్రమాదం ఉంది.

# ఘనంగా తక్షశిల హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

వెల్దండ ఏప్రిల్ 23 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండలంలోని తక్షశిల హైస్కూల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించినట్టు ఆ పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు . పాఠశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్ల కోసం కేటాయించాలని, నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచిస్తూ పిల్లలు సైంటిఫిక్ అప్రోచ్ పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులనుతో




ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం డైరెక్టర్లు శేఖర్, జంగయ్య మరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి అందరికీ ఆదర్శం

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

భగీరథ మహర్షి మానవజాతికి ఆదర్శప్రాయుడని కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా కర్నూలు నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, కఠోర దీక్షతో గంగను భువికి తెచ్చిన మహనీయుడని మేనేజర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సిబ్బంది సరళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వ ప్రాధాన్యం

**లంక మల్లారం పర్యటనలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**రోడ్డు పనులకు శంకుస్థాపన, బాలికల వసతి గృహ ప్రారంభం**

**యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23**



మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పరిధిలో బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, ఉప కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. రూ.1 కోటి వ్యయంతో ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా నాణ్యమైన విద్య పొందేలా ప్రభుత్వ పాఠశాలలు, నివాస పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్లతో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. వైద్య రంగంలో కూడా పేదలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ సభ్యులు మాట్లాడుతూ పేదలకు మెరుగైన సదుపాయాలు అందేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆశావాదాన్ని పెంచింది.

# చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్ఠం

**రామభద్రపురం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు**



చెక్ పోస్టుల వద్ద నిఘా పటిష్ఠం చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని డీఎస్పీ గోవిందరావు ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక ఎస్ఐ జ్ఞానప్రసాద్‌తో కలిసి కొట్టక్కి వద్ద నిర్వహిస్తున్న చెక్‌పోస్టును పరిశీలించారు చెక్ పోస్టుల వద్ద నిఘా పటిష్ఠం చేసి ...నిరంతర తనిఖీలు చేపట్టాలని డీఎస్పీ గోవిందరావు ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక ఎస్ఐ జ్ఞానప్రసాద్‌తో కలిసి కొట్టక్కి వద్ద నిర్వహిస్తున్న చెక్‌పోస్టును పరిశీలించారు వివిధ వాహనాలు తనిఖీల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు గుర్తించిన బ్లాక్‌స్పాట్‌ల వద్ద రేడియం స్టిక్కర్లుతో ఏర్పాటు చేసిన డ్రమ్ములు, టైర్లు ఉంచితే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాలు, మహిళల పట్ల అనుచిత ప్రవర్తనలపై నిఘా ఉంచామని చెప్పారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కింతలి నారాయణరావు, ఐసీడీఎస్ పీఓ జె.విజయలక్ష్మి, ఎంఎస్‌పీలు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు ఇతర మహిళలు పాల్గొన్నారు.

# మత్తు వ్యసనాల నిర్మూలనకు కర్నూలులో భారీ వాకథాన్










**కర్నూలును మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలో యువత మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని , అవ గాహన కల్పించేందుకు ఈగల్ ఆ ధ్వర్యంలో గురువారం భారీ వాక థాన్ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజ్ విహార్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. జిల్లా కలెక్టర్ ఏ. సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొని కర్నూల్ రాజ్ విహార్ సెంటర్ వద్ద గురువా రం జెండా ఊపి వాకథాన్‌ను ప్రా రంభించారు. ఈగల్ టీం ఎస్ఐ సుజన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ ర్యాలీలో పోలీసులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా "ఝఎ చీశ్ శీ ఐతీబస్త్రం", "ఐతీబస్త్ర ఖీతీవవ ూశీఎఅవ్వ" వంటి నినాదా లతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని, ఆరో గ్యకరమైన జీవన విధానాన్ని అల వాటు చేసుకోవాలని సందేశాలు అందించారు. అలాగే ప్రజలు ఈగ ల్ టీం టోల్ ఫ్రీ నంబర్ 1972 ద్వా రా మాదకద్రవ్యాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...యువతను మత్తు వ్యసనాల నుం డి కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆల్కహాల్, గంజా యి వంటి మత్తు పదార్థాల విని యోగం పెరుగుతున్నదని, దీనివ ల్ల యువత భవిష్యత్తు దెబ్బ తిం టోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, వసతి గృహాలలో అ వగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, డీ–అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేం దుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ మత్తు పదార్థాల విని యోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కా కుండా కుటుంబం మరియు సమా జానికి కూడా తీవ్రమైన హానిని కలి గిస్తుందని తెలిపారు. అవగాహన తోనే ఈ సమస్యకు సమర్థవంత మైన పరిష్కారం సాధ్యమవుతుం దని పేర్కొన్నారు. "నషా ముక్త్ భారత్ అభియాన్" లక్ష్య సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూ టీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ ఎ క్సైజ్ సూపరింటెండెంట్ రామకృ ష్ణారెడ్డి , ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలి

**కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు**

**కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు**




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 న ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఈ సదస్సులో ప్రస్తుత విద్యా పరిస్థితులుభవిష్యత్ దిశ అనే అంశంపై డా.జె.గోవింద్ నికోలస్ ఐఏఎస్, జాతీయ విద్యా విధానంసమాజంపై ప్రభావం అనే అంశంపై ప్రొ.ఎం.కోదండరాం, బడ్జెట్, నిధుల కేటాయింపుప్రభుత్వ బాధ్యత అనే అంశంపై ప్రొ.జి.హరగోపాల్, తెలంగాణలో అమలవుతున్న విద్యా విధానాలువాస్తవ పరిస్థితులు అనే అంశంపై ప్రొ.చింతకంది కాశీం, విద్యార్థుల హక్కులుప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అనే అంశంపై కె.శ్రీనివాస్ లు విశ్లేషణాత్మక అవగాహనను కల్పిస్తారని వివరించారు. అంతేకాకుండా ప్రధాన సమస్యలైన ప్రభుత్వ పాఠశాలల మూసివేత, విలీనాలు, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీలో ఆలస్యం, విద్యా రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయింపు, ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ విద్యపై ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యత తగ్గడం, విద్యార్థుల హాజరు తగ్గిపోవడం మొదలగు అంశాలపై చర్చిస్తారని వివరించారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సమకాలీన అంశాలపై, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, రమేష్, శ్రీనివాస్, సౌరం సుధాకర్, శిరీష, నాగమణి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో చలివేంద్రాల ఏర్పాటు







**కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు**

:కేసముద్రం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేసవిలో ప్రయాణికుల దాహం తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావు, కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్, పూలే సెంటర్, కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. తీవ్ర ఎండ సమయంలో ప్రజలు తమ దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రం కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, వార్డ్ కౌన్సిలర్స్ దారావత్ కిషోర్, వేముల భారతి, కనుకుల సుభద్ర రాంబాబు, వల్లందాస్ ఉమ రవి, బానోత్ విజయ భద్రు, నాయకులు బండారు దయాకర్, నీలం దుర్గేష్, నెహ్రు రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఆయాబ్ ఖాన్, సంకపల్లి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్లు రడం వెంకన్న, బట్టు శ్రీను, అల్లం గణేష్, గ్రామ అధ్యక్షులు కొండా సురేష్, పోలపల్లి వెంకట్ రెడ్డి, రడం శ్రీను, బండి సుజాత ప్రభాకర్, రఫీ, రషీద్ ఖాన్, ముజ్జు షేక్, శ్రీరామ్ కిరణ్, ఎలేందర్, తుంపిల్ల వెంకన్న, నయీమ్, సుందర్ వెంకన్న, గౌష్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రాత్రి గస్తీ ,విజిబుల్ పోలీసింగ్ బలోపేతం చేయాలి








**నేర నియంత్రణే లక్ష్యం.**

**అలసత్వం వహిస్తే సహించేది లేదు గట్టిగా పనిచేయాలి.**

**డయల్ 112 కాల్స్ పై వెంటనే స్పందించాలి.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు ఎస్పీ పోలీసు అధికారు లతో నెల వారి నేర సమీక్షా సమా వేశం .నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు పోలీసు అధికారులకు ఆదే శించారు. ఈ సంధర్భంగా గురు వారం జిల్లా పోలీసు కార్యాలయం లోని వ్యాస్ ఆడిటోరియంలో జి ల్లాలోని డిఎస్పీలు, సిఐలు, స్పైల తో నెలవారీ నేర సమీక్షా సమావే శం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడు తూ జిల్లాలో పోలీసు అధికారులు అలసత్వం వహించకుండా గట్టిగా పని చేయాలన్నారు. గట్టిగా పని చేయకపోతే శాఖ పరమైన చర్య లు ఉంటాయన్నారు. ప్రోబేషనరీ ఎస్సైలు ప్రోబేషనరీ పిరియడ్ లో బాగా పని చేయాలన్నారు. డయల్ 112 కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే పోలీసు ఉద్యోగానికే సమస్యలు వస్తాయన్నారు. డిజిపి ఛీఫ్ ఆఫీస్ నుండి మానిటరింగ్ చేస్తుంటార న్నారు. సిసియస్ పోలీసుల పని తీరు గురించి ఆరా తీశారు. నేర పరిశోధన కు బాగా కృషి చేయాల న్నారు. రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసు బృందాలు మొబైల్ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల వేలి ముద్రలు సేకరించాలన్నారు. రాత్రి గస్తీ లు , విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలన్నారు. పో లీసు బృందాలుగా ఏర్పడి పక డ్బందీగా తనిఖీలు చేయాలన్నా రు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు. డ్రోన్ కెమెరాలను నేరాల నియం త్రణకు సమర్ధవంతంగా ఉపయో గించాలన్నారు .ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీ శాతాల ను పెంచాలన్నారు. పీజీఆర్ఎస్ పిటిషన్లను నిర్లక్ష్యం చేయకుండా, సంబంధిత అధికారులతో సమ న్వయం చేసుకుని వేగంగా పరి ష్కరించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలి గించి, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారి పై పిడి యాక్ట్ లు నమోదు చేయాలన్నారు. పోక్సో కేసులలో 60 రోజుల లోపు చార్జ్ షీట్ లు నమోదు చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతి భ కనబరచిన పోలీసు అధికారు లు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రా లను అందజేసి అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడి షనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీ గల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య , ఉపేం ద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

# సి.యస్.ఐ చర్చి, లో వివాహ వేడుకలలో బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ









**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 23**

నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామం లో ఆధ్యాత్మిక ఆనందంతో కళకళలాడింది. గ్రామానికి చెందిన యం. సందుల ప్రకాశం కుమారుడు యం. సందుల రాజు వివాహ మహోత్సవం సి.యస్.ఐ చర్చి నందు క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం అత్యంత భక్తిశ్రద్ధలతో, గంభీరమైన ఆధ్యాత్మిక వాతావరణంలో విశిష్టంగా నిర్వహించబడింది.బి బిప్రభువు యేసు క్రీస్తు పవిత్ర నామస్మరణతో ప్రారంభమైన ఈ వివాహ వేడుక, బైబిల్ వచనాల పఠనం, ప్రార్థనలు, కీర్తనలు, ఆశీర్వచనాలతో పునీతమైంది. పాస్టర్ ఆధ్వర్యంలో వధూవరులు దేవుని సాక్షిగా ప్రమాణాలు చేసి, ఉంగరాలు మార్చుకుని పవిత్ర దాంపత్య బంధంలో ఏకమయ్యారు. ఈ శుభసందర్భానికి బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులకు హృదయపూర్వక ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ నియోజకవర్గ యువజన విభాగా అధ్యక్షులు డి నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు యం.కె. శివ ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు, గోనెగండ్ల మండల ఐటీ విభాగ అధ్యక్షులు గంజహల్లి ముల్లా రఫీక్, సోగనూరు గ్రామ ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యదర్శి గురువ మాభాష, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి, నాయకులు వీరాంజనేయులు, కృష్ణమూర్తి, పోస్ట్ శీను, కపటి శీను, తిరుపతయ్య, పూర్ణ నాయుడు పెద్ద ఈరన్న,మాజీ ఎంపీటీసీ పెద్ద తిక్కన్న, శివ, ముత్తన్న, ముక్కరన్న, కిషోర్, కురువ సూరి, కురువ వీరుపాక్షి విజయ్, అభిలాష్, ముక్కరన్న, పాలు ,ప్రతాప్, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# శరవేగంగా సీతాకోక చిలుక ప్రాజెక్టు పనులు

**పల్లె వెలుగు ఏప్రిల్ 23 అనంతగిరి**

మండలంలోని మర్ధగుడ చాపరాయి సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో సీతాకోకచిలుక ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. పర్యాటకులను ఆకర్షించేలా, చక్కని వసతి కల్పించేలా అటవీ శాఖాధికారులు ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు. వచ్చే నెల 15వ తేదీలోగా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మర్ధగుడ చాపరాయిని ఆనుకుని దట్టమైన అటవీ ప్రాంతంలో సీతాకోకచిలుక ప్రాజెక్టు ఉంది. 2022లో ఎకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా సింహాద్రి ఎన్టీపీసీ సహకారంతో రూ.5.5 కోట్లతో అటవీ శాఖాధికారులు ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ప్రారంభంలో పనులు శరవేగంగా జరిగినా ఆ తరువాత దాదాపు రెండేళ్లు వివిధ కారణాలతో పనులకు ఆటంకం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే కాఫీ హౌస్, ఎనిమిది ఉడెన్ కాటేజీలు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు, గ్రావిటీ తాగునీటి పథకం, వాటర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం, ప్రాజెక్టు ముఖద్వారం వద్ద ఆర్చి, లోపల రహదారి పనులు జరిగాయి. చాపరాయిని ఆనుకుని రెస్టారెంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అలాగే మరో రెండు ఉడెన్ కాటేజీల పనులు జరుగుతున్నాయి. మర్ధగుడ వీఎస్ఎస్(వనసంరక్షణ సమితి)లో సుమారు 80 మంది సభ్యులు ఉన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తరువాత



వీరికి ఉపాధి లభించనుంది. కాగా వచ్చే నెల 15వ తేదీలోగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామని అనంతగిరి అటవీ రేంజర్ సుధీర్ తెలిపారు. ఇది అటవీశాఖకు ప్రత్యేక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఎకో కాటేజీలతో పాటు నాన్ టింబర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్మించనున్నారు. – ఓపెన్ బటర్‌ఫ్లై గార్డెన్, ఆర్కిడేరియం, ఔషధ మొక్కల వనం, వాచ్ టవర్, సీతాకోకచిలుకలకు మకరంధం కోసం పుష్పజాతుల పెంపకం చేపట్టనున్నారు.

# విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- కళాశాలలో సదుపాయాలపై ప్రత్యక్ష సమీక్ష
- విద్య, వసతి, ఆహారంపై విద్యార్థినులతో చర్చ
- నాణ్యమైన సదుపాయాల కల్పనకు అధికారులకు ఆదేశాలు




**జగిత్యాల, ఏప్రిల్ 23 పల్లె వెలుగు**

జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ మహిళ కళాశాలలో సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, వసతి, ఆహార సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కళాశాలలో అందిస్తున్న సదుపాయాలపై విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ వాణి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. మొత్తానికి, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వం విద్యా రంగంపై చూపుతున్న శ్రద్ధ మరోసారి వెల్లడైంది. విద్యార్థుల అభివృద్ధికి మరింత చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.?

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు



**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 23 పల్లె వెలుగు**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్ లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్ లైన్ దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయ్ కుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.

# ద్రోహానికి మరో పేరు కాంగ్రెస్

పల్లె వెలుగు ఏప్రిల్ 23

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందర్భంలో ఇలా అన్నారు. "చరిత్రలో అరుదుగా వచ్చే కీలక రాజ్యాంగ మలుపును మనం సద్వినియోగం చేసుకుంటామా? లేదా జర్మన్ తత్త్వవేత్త హేగెల్.. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందర్భంలో ఇలా అన్నారు. "చరిత్రలో అరుదుగా వచ్చే కీలక రాజ్యాంగ మలుపును మనం సద్వినియోగం చేసుకుంటామా? లేదా జర్మన్ తత్త్వవేత్త హేగెల్ హెచ్చరించినట్టు పాఠాలు నేర్చుకోకుండా మళ్లీ మళ్లీ వదిలేస్తామా?" నెహ్రూ వారసత్వం గురించి ఘనంగా చెప్పుకొనే కాంగ్రెస్, కనీసం ఆయన మాటలను కూడా అర్థం చేసుకోలేని దుస్థితిలో ఉంది. ఇటీవల మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి చరిత్ర నుంచి తాము పాఠాలు నేర్చుకోమని చెప్పకనే చెప్పింది. దేశహితం కన్నా దిగజారుడు రాజకీయాలే ప్రధానం అనుకొని నాలుగు విధాలుగా దేశాన్ని నష్టపర్చింది. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అడ్డుకొని నారీ లోకానికి తీరని అన్యాయం చేయడమే కాకుండా, డీలిమిటేషన్‌ను వ్యతిరేకించి దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసింది, చట్టసభల్లో ఎస్సీఎస్టీల అవకాశాలకూ గండికొట్టింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న పార్టీ తమ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించడం సహజం. దేశానికే తొలి ప్రాధాన్యం విధానానికి పెద్దపీట వేస్తున్న మోదీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి భారతదేశ సమగ్రత కాపాడేందుకు, ఎస్సీఎస్టీ వర్గాలతో పాటు మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు డీలిమిటేషన్ చట్టంతో ఒక చరిత్రాత్మక మార్పునకు శ్రీకారం చుడితే, దానిని కాంగ్రెస్ కుట్రపూరితంగా అడ్డుకొని పైశాచిక ఆనందం పొందుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం, ఒక రాష్ట్రంలో ఎన్ని లోక్‌సభ నియోజకవర్గాలు ఉండాలనే దానికి జనాభాను ప్రాతిపదికగా తీసుకోవాలి. ఈ ప్రాతిపదిక దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలి. 1971లో 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం.. దేశంలో లోక్‌సభ నియోజకవర్గాలు 550 దాటకూడదని, ఇందులో రాష్ట్రాలకు 530, కేంద్రపాలిత ప్రాంతాలకు 20 అని నిర్ణయించారు. చివరకు 543 సీట్లకు ఖరారు చేశారు. తదనంతరం దేశం జనాభా నియంత్రణకు అధిక ప్రాధాన్యమిచ్చింది. ఇందులో రాష్ట్రాల మధ్య తీవ్రమైన వ్యత్యాసాలున్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను మెరుగ్గా అమలు చేశాయి. అయితే, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన రాష్ట్రాలు నష్టపోతాయని భావించి, 25 ఏళ్ల వరకు ఒకసారి, దానిని మరో 25 ఏళ్లకు పొడిగిస్తూ మరోసారి, మొత్తం 50 ఏళ్ల వరకు నియోజకవర్గాల సంఖ్యను స్థిరపరిచారు. 1971లో దాదాపు 55 కోట్లుగా ఉన్న భారతదేశ జనాభా.. ఇప్పుడు 145 కోట్లు దాటింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనతో వాటి సంఖ్యను పెంచాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో సమాఖ్య స్ఫూర్తి, సమన్యాయానికి పెద్దపీట వేస్తూ, దూరదృష్టితో అన్ని రాష్ట్రాలకూ సమ ప్రయోజనం చేకూరేలా మోదీ ప్రభుత్వం 50శాతం పెంపు ప్రతిపాదన తీసుకొచ్చింది. దీనిని అర్థం చేసుకోలేని కాంగ్రెస్, కేవలం ప్రధాని మోదీపైన, బీజేపీపై అక్కసుతో గుడ్డిగా వ్యతిరేకించి, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఒక నియోజకవర్గంలో సగటున 1415 లక్షల జనాభా ఉంది. అదే బిహార్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో సగటున 2025 లక్షల జనాభా ఉంది. ఆర్టికల్ 81 ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల నియోజకవర్గాల పునర్విభజనకు ఒకే జనాభా ప్రాతిపదిక ఉండాలి. 2011 జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల వాటా 132 నుంచి 110120కు తగ్గుతుంది, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాల వాటా 216 నుంచి 240250కు పెరుగుతుంది. 2026 జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే బీజేపీకి బలమున్నదని చెప్పే హిందీ రాష్ట్రాల్లోనే నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌ను తీసుకుంటే ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. అదే 2011 జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే యూపీలో వాటి సంఖ్య 132కు పెరుగుతుంది. అదే తమిళనాడును తీసుకుంటే



ప్రస్తుతం ఉన్న 39 స్థానాల నుంచి 35కు పడిపోతాయి. మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన 50శాతం పెంపు ప్రకారం యూపీ సీట్లు 80 నుంచి 120, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి పెరుగుతాయి. అప్పుడు అన్ని రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఒకవిధంగా తమ జనాభాకు తగ్గ ప్రాతినిధ్యం లేదని ఉత్తరాది రాష్ట్రాలే 50శాతం పెంపు ప్రతిపాదనను వ్యతిరేకించాలి, కానీ తర్కం లేని కాంగ్రెస్, దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేసింది. దాదాపు 50 ఏళ్లుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్లను సాకారం చేస్తూ మోదీ ప్రభుత్వం నారీశక్తి వందన్ అధినియం, 2023 చట్టాన్ని తీసుకొచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మహిళలకు లోక్‌సభలో, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తుంది. అయితే, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు జనగణనలో కులగణన కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయి, నియోజకవర్గాల పునర్విభజన జరిగి, 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రావడం జాప్యమయ్యే అవకాశం ఉంది. రానున్న 2029 ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న సత్సంకల్పంతో మోదీ ప్రభుత్వం 131 రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. లోక్‌సభ స్థానాలను పెంచుతూ, నియోజకవర్గాల పునర్విభజన నిబంధనలను సవరించడం ఈ బిల్లు ఉద్దేశ్యం. రాజ్యాంగ సవరణ కాబట్టి... బిల్లు పాస్ కావడానికి 2/3 వంతుల మెజారిటీ అవసరమైన నేపథ్యంలో మహిళలు అధికార స్థానంలో ఉండడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ ఈ బిల్లు వీగిపోయేలా చేసింది. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది ఎంపీలతో మహిళల ప్రాతినిధ్యం 14 శాతానికే పరిమితమైంది. ఈ బిల్లు పాస్ అయివుంటే, లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 850కు పెరిగి, అందులో 33శాతం రిజర్వేషన్లు అమలై 280 స్థానాలను మహిళలకు కేటాయిస్తే, వీరికి ప్రస్తుతం జనరల్ స్థానాల్లో గెలిచిన 14 శాతాన్ని కలుపుకొంటే, 350కి పైగా సీట్లతో మహిళా సభ్యుల సంఖ్య దాదాపు 47శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. లోక్‌సభ మాత్రమే కాదు, రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు అమలై, దేశంలో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య గణనీయంగా పెరిగేది. అంతేకాదు, ప్రస్తుతం లోక్‌సభలో 84 ఎస్సీ స్థానాలు, 47 ఎస్టీ స్థానాలున్నాయి. నియోజకవర్గాల సంఖ్య 850కు పెరిగితే ఎస్సీ స్థానాలు 132, ఎస్టీ స్థానాలు 72కు మారేవి. రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ ఎస్సీఎస్టీ నియోజకవర్గాల సంఖ్య పెరిగి వారి ప్రాతినిధ్యం పెరుగుతుంది. ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్, నిర్హేతుక కారణాలతో మహిళల ప్రయోజనాలను కాలరాయడమే కాదు, ఎస్సీఎస్టీల అవకాశాలనూ దెబ్బతీసింది. ప్రధాని మోదీని, బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్న ఏకైక లక్ష్యం పెట్టుకున్న కాంగ్రెస్, దక్షిణ భారత మహిళల, ఎస్సీఎస్టీల ప్రయోజనాలను తాకట్టుపెడుతోంది. ప్రజోపయోగ విధానాలనూ వ్యతిరేకిస్తే, ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారానికి దూరమైన కాంగ్రెస్, మరో 30 పర్యాయాలైనా అధికారంలోకి రావడం కల్ల!ఒక రాష్ట్రంలో ఎన్ని లోక్‌సభ నియోజకవర్గాలు ఉండాలనే దానికి జనాభాను ప్రాతిపదికగా తీసుకోవాలి. ఈ ప్రాతిపదిక దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలి. 1971లో 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం.. దేశంలో లోక్‌సభ నియోజకవర్గాలు 550 దాటకూడదని, ఇందులో రాష్ట్రాలకు 530, కేంద్రపాలిత ప్రాంతాలకు 20 అని నిర్ణయించారు. చివరకు 543 సీట్లకు ఖరారు చేశారు. తదనంతరం దేశం జనాభా నియంత్రణకు అధిక ప్రాధాన్యమిచ్చింది. ఇందులో రాష్ట్రాల మధ్య తీవ్రమైన వ్యత్యాసాలున్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను మెరుగ్గా అమలు చేశాయి. అయితే, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన రాష్ట్రాలు నష్టపోతాయని భావించి, 25 ఏళ్ల వరకు ఒకసారి, దానిని మరో 25 ఏళ్లకు పొడిగిస్తూ మరోసారి, మొత్తం 50 ఏళ్ల వరకు నియోజకవర్గాల సంఖ్యను స్థిరపరిచారు. 1971లో దాదాపు 55 కోట్లుగా ఉన్న భారతదేశ జనాభా.. ఇప్పుడు 145 కోట్లు దాటింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనతో వాటి సంఖ్యను పెంచాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో సమాఖ్య స్ఫూర్తి, సమన్యాయానికి పెద్దపీట వేస్తూ, దూరదృష్టితో అన్ని రాష్ట్రాలకూ సమ ప్రయోజనం చేకూరేలా మోదీ ప్రభుత్వం 50శాతం పెంపు ప్రతిపాదన తీసుకొచ్చింది. దీనిని అర్థం చేసుకోలేని కాంగ్రెస్, కేవలం ప్రధాని మోదీపైన, బీజేపీపై అక్కసుతో గుడ్డిగా వ్యతిరేకించి, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఒక నియోజకవర్గంలో సగటున 1415 లక్షల జనాభా ఉంది. అదే బిహార్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో సగటున 2025 లక్షల జనాభా ఉంది. ఆర్టికల్ 81 ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల నియోజకవర్గాల పునర్విభజనకు ఒకే జనాభా ప్రాతిపదిక ఉండాలి. 2011 జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల వాటా 132 నుంచి 110120కు తగ్గుతుంది, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాల వాటా 216 నుంచి 240250కు పెరుగుతుంది. 2026 జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే బీజేపీకి బలమున్నదని చెప్పే హిందీ రాష్ట్రాల్లోనే నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌ను తీసుకుంటే ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. అదే 2011 జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే యూపీలో వాటి సంఖ్య 132కు పెరుగుతుంది. అదే తమిళనాడును తీసుకుంటే ప్రస్తుతం ఉన్న 39 స్థానాల నుంచి 35కు పడిపోతాయి. మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన 50శాతం పెంపు ప్రకారం యూపీ సీట్లు 80 నుంచి 120, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి పెరుగుతాయి. అప్పుడు అన్ని రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఒకవిధంగా తమ జనాభాకు తగ్గ ప్రాతినిధ్యం లేదని ఉత్తరాది రాష్ట్రాలే 50శాతం పెంపు ప్రతిపాదనను వ్యతిరేకించాలి, కానీ తర్కం లేని కాంగ్రెస్, దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేసింది. దాదాపు 50 ఏళ్లుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్లను సాకారం చేస్తూ మోదీ ప్రభుత్వం నారీశక్తి వందన్ అధినియం, 2023 చట్టాన్ని తీసుకొచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మహిళలకు లోక్‌సభలో, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తుంది. అయితే, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు జనగణనలో కులగణన కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయి, నియోజకవర్గాల పునర్విభజన జరిగి, 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రావడం జాప్యమయ్యే అవకాశం ఉంది. రానున్న 2029 ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న సత్సంకల్పంతో మోదీ ప్రభుత్వం 131 రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. లోక్‌సభ స్థానాలను పెంచుతూ, నియోజకవర్గాల పునర్విభజన నిబంధనలను సవరించడం ఈ బిల్లు ఉద్దేశ్యం. రాజ్యాంగ సవరణ కాబట్టి... బిల్లు పాస్ కావడానికి 2/3 వంతుల మెజారిటీ అవసరమైన నేపథ్యంలో మహిళలు అధికార స్థానంలో ఉండడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ ఈ బిల్లు వీగిపోయేలా చేసింది. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది ఎంపీలతో మహిళల ప్రాతినిధ్యం 14 శాతానికే పరిమితమైంది. ఈ బిల్లు పాస్ అయివుంటే, లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 850కు పెరిగి, అందులో 33శాతం రిజర్వేషన్లు అమలై 280 స్థానాలను మహిళలకు కేటాయిస్తే, వీరికి ప్రస్తుతం జనరల్ స్థానాల్లో గెలిచిన 14 శాతాన్ని కలుపుకొంటే, 350కి పైగా సీట్లతో మహిళా సభ్యుల సంఖ్య దాదాపు 47శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. లోక్‌సభ మాత్రమే కాదు, రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు అమలై, దేశంలో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య గణనీయంగా పెరిగేది. అంతేకాదు, ప్రస్తుతం లోక్‌సభలో 84 ఎస్సీ స్థానాలు, 47 ఎస్టీ స్థానాలున్నాయి. నియోజకవర్గాల సంఖ్య 850కు పెరిగితే ఎస్సీ స్థానాలు 132, ఎస్టీ స్థానాలు 72కు మారేవి. రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ ఎస్సీఎస్టీ నియోజకవర్గాల సంఖ్య పెరిగి వారి ప్రాతినిధ్యం పెరుగుతుంది. ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్, అవకాశాలనూ దెబ్బతీసింది.

## రెవెన్యూ కార్యాలయ భవనం ఎప్పటికి పూర్తయ్యేనో



పల్లె వెలుగు ఏప్రిల్ 23

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం నూతన భవన నిర్మాణం పునాదులకే పరిమితమైంది. ఎనిమిదేళ్లుగా అదే స్థితిలో దర్శనమిస్తోంది. పునాదులకే పరిమితమైన రెవెన్యూ కార్యాలయ నూతన భవనం. ఎనిమిదేళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం నూతన భవన నిర్మాణం పునాదులకే పరిమితమైంది. ఎనిమిదేళ్లుగా అదే స్థితిలో దర్శనమిస్తోంది. ప్రస్తుతం శిథిల భవనంలో రెవెన్యూ కార్యాలయం కొనసాగుతుండడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షమొస్తే శ్లాబ్ నుంచి నీరు కారిపోతుండడంతో ఫైళ్లు భద్రపరచుకోలేక అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో నూతన రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.70లక్షలు మంజూరుచేసింది. నిర్మాణ బాధ్యతలు పొందిన కాంట్రాక్టర్ పునాదుల వరకు నిర్మించారు. ఆ తరువాత ఎన్నికలు జరిగి వైసీపీ అధికారంలో రావడంతో ఆ పనులను నిలిపివేసింది. కాంట్రాక్టర్ చేపట్టిన పనులకు బిల్లులు కూడా చెల్లించలేదు. బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ పలుమార్లు అధికారులకు వేడుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన ఈ భవనం పూర్తయి ఉంటే ఉద్యోగుల కష్టాలు తీరేవి. వానొస్తే నరకమే.. ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయం శిథిల భవనంలో కొనసాగుతుండడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షమొస్తే శ్లాబ్ నుంచి నీరుకారిపోయి ఫైళ్లు సైతం తడిసిపోతున్నాయి. ఆర్ఐ, డీటీ, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు కూర్చునేందుకు ప్రత్యేక గదులు కూడా లేవు. ఇరుకైన కేవలం నాలుగు గదుల్లోనే ఉద్యోగులు సర్దుకుని సేవలందిస్తున్నారు. ఇరుకైన గదిలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో నూతన భవనం పూర్తవుతుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రెండో రోజు కొనసాగిన సమ్మె




మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 23 పల్లె వెలుగు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజు కొనసాగింది. ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు – డిపోలకే పరిమితమైన బస్సులు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజు కొనసాగింది. ఆర్టీసీ ఉద్యోగులు బస్ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ చైర్మన బొట్టు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని ఆర్టీసీ డిపో నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఆర్టీసీ కార్మికులు విధులకు దూరంగా ఉండడంతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. మరో వైపు ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు డ్రైవర్లు, కండక్టర్లతో స్థానికంగా 61 బస్సులను కేటాయించి నడిపిస్తున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య బస్సులు నడుస్తున్నాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ చైర్మన బొట్టు లక్ష్మణ్, తోట సత్తయ్య మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పీఆర్‌సీని ప్రకటించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. –61 అద్దె బస్సులను నడిపిస్తున్నాం – శ్రీనివాస్, డీఎం, మంచిర్యాల ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో 61 బస్సులను నడిపిస్తున్నాం. ప్రజా రవాణా స్తంభించకూడదని యాజమాన్యం సూచనల మేరకు బస్సులను నడిపిస్తున్నాం. ప్రజలు ఎక్కడ కూడా ఇబ్బందులు పడవద్దని, ప్రయాణికులకు సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలి.

## పౌర సమాజ భీతిలో పాలక శ్రేణులు

పల్లె వెలుగు ఏప్రిల్ 23

కర్ణాటక శాసనసభా ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ రాజకీయపక్షాలకు ఒక మానిఫెస్టోను ఆ రాష్ట్రంలోని స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా రూపొందించాయి. ఈ ‘పౌర సమాజ వేదిక’ (సివిల్ సొసైటీ ఫోరం)లో దళితుల, మహిళల, మురికివాడ వాసుల హక్కుల కోసం పని చేస్తున్న బృందాలు; విద్య, ఆరోగ్య భద్రత, పారిశుధ్యం రంగాలలో కృషి చేస్తున్న సంఘాలు, 73, 74వ రాజ్యాంగ సవరణలను పూర్తిగా అమలుపరచడం ద్వారా రాజకీయ వికేంద్రీకరణను విస్తృతపరచాలని కోరుతున్న బృందాలు భాగస్వాములుగా ఉన్నాయి. అవి ఉమ్మడిగా రూపొందించిన ఇరవై పేజీల మానిఫెస్టో (కన్నడ, ఆంగ్ల భాషల్లో అది ప్రజలకు అందుబాటులో ఉన్నది) ఆయా సంఘాల, బృందాల విభిన్న ప్రాధాన్యాలను ప్రతిబింబిస్తున్న సమస్యలతో పాటు రాష్ట్ర ప్రజలకు ఎదురవుతోన్న అనేకానేక సవాళ్లను పేర్కొన్నది. ఈ సమస్యలు, సవాళ్లను తమ సొంత మానిఫెస్టోలలో తప్పక ప్రస్తావించాలని అన్ని రాజకీయ పక్షాలకూ సివిల్ సొసైటీ ఫోరమ్ విజ్ఞప్తి చేసింది. శాసనసభకు ఎన్నికైన ప్రతి ఒక్కరూ ఆ సమస్యల పరిష్కారానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కూడా కోరింది. మానిఫెస్టోను విడుదల చేసిన కొద్ది రోజుల అనంతరం సివిల్ సొసైటీ ఫోరం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆ సమావేశానికి ఆహ్వానించారు. నేను కూడా ఆ సమావేశానికి హాజరయ్యాను. తొలుత పాలన, ఆరోగ్య భద్రత, విద్య, వ్యవసాయం, సామాజిక న్యాయం మొదలైన రంగాలలో కృషి చేస్తున్నవారు సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి ప్రతిపాదనలు చేశారు. ఆ తరువాత రాజకీయ పార్టీల ప్రతినిధులు వాటికి ప్రతిస్పందించడంతోపాటు సభికులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. చర్చలు ఓర్పుగా, అవగాహనతో నిర్మాణాత్మకంగా జరిగాయి. అయితే ఈ ప్రయోజనకర సమావేశంలో కర్ణాటకలోని మూడు ప్రధాన రాజకీయపక్షాలలో రెండు పార్టీల ప్రతినిధులు ఎవరూ పాల్గొనలేదు. ఆ రెండు పార్టీలు జనతాదళ్ (సెక్యులర్), భారతీయ జనతా పార్టీ. మూడో ప్రధాన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌తో పాటు, కర్ణాటకలో తన ఉనికిని చాటుకునేందుకు ఆరాటపడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ, సిపిఎం కూడా తమ ప్రతినిధులను పంపాయి. సమావేశ నిర్వాహకులు తమ ప్రతినిధిని పంపాలని జనతాదళ్ (ఎస్), బీజేపీలకు పదే పదే విజ్ఞప్తి చేశారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఎందుకు అలా జరిగింది? జనతాదళ్ (ఎస్) విషయంలో దాని నాయకత్వ ఉదాసీనత అని నేను భావిస్తున్నాను. అసలు పౌర సమాజం గురించి ఆ పార్టీకి పట్టనే పట్టదు. మరి బీజేపీ విషయమేమిటి? తమతో ఎటువంటి నిమిత్తం లేకుండా స్వతంత్రంగా పని చేసే పౌర సమాజ సంఘాలను ఆ పార్టీ పూర్తిగా అయిష్ట పడుతుంది. పౌర సమాజం పట్ల బీజేపీ వ్యతిరేకత మూలాలు పాక్షికంగా రాష్ట్రీయ స్వయం సేవక్ భావజాలంలోనే ఉన్నాయి. ఆ భావజాలం నిర్దేశాలతో పౌరసమాజ సంస్థలు ఏకీభవించడం లేదు. భారత ప్రజల సామాజిక సాంస్కృతిక రంగాలపై ఆరెస్సెస్ తన పూర్తి నియంత్రణను సాధించేందుకు ఆరెస్సెస్ ఆరాటపడుతోంది. రైతులు, మహిళలు ఆదివాసీలు, విద్యార్థులు, ఇరుగు పొరుగు సంక్షేమ సంఘాలు... ఇలా ఎక్కడ పని చేసినా తనకు పోటీ ఉండకూడదదని ఆ సంస్థ ఆశిస్తుంది. పౌర సమాజం పట్ల బీజేపీ అయిష్టతకు మరో కారణం కూడా ఉన్నది. అది ప్రస్తుత ప్రధానమంత్రి వ్యక్తిత్వం. స్వతహాగా నిరంకుశ వాది అయిన మోదీ అధికారంలో ఉన్నప్పుడు పాలనా వ్యవహారాలను పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలోని పౌర సమాజ బృందాల పట్ల చాలా కఠినంగా వ్యవహరించారు. అసలు ఆరెస్సెస్ గుజరాత్ విభాగాన్ని తన అధికారానికి ఒక ఆటంకంగా మోదీ పరిగణించారని కూడా అంటారు. ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాతనే ఆరెస్సెస్‌తో ఆయన సంబంధాలు మెరుగుపడ్డాయి. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో ఆయన ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల పట్ల చాలా నిర్దయగా, సంపూర్ణ వైర భావంతో వ్యవహరించింది. ఏ రాజకీయ పార్టీ, మత సంస్థతోనూ ఎటువంటి సంబంధం లేకుండా విద్య, ఆరోగ్య భద్రత, విధాన పరిశోధన, సాంఘిక సంక్షేమ రంగాలలో పనిచేస్తున్న బృందాలను ఆదాయ పన్ను శాఖ దాడులు, ‘విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టం’ (ఎఫ్‌సిఆర్ఎ) కింద విరాళాల స్వీకరణకు అనుమతి నిరాకరణ మొదలైన చర్యల ద్వారా నానా వేధింపులకు గురి చేసింది. ఆక్స్‌ఫామ్, సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్ మొదలైన సంస్థలు ఈ విధంగా తీవ్ర కష్టనష్టాలకు లోనయ్యాయి. అదే సమయంలో మోదీ సర్కార్‌కు అనుకూలంగా ఉన్న హిందూత్వ బృందాలు విదేశాల నుంచి నిధులు పొందేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పోయాయి! నిష్పాక్షికంగా చెప్పాలంటే 200414 సంవత్సరాల మధ్య కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా ఎఫ్‌సిఆర్ఎ చట్టాన్ని దుర్వినియోగపరిచింది. ఎన్‌జీఓలను, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల రంగంలో పనిచేస్తున్న సంస్థలను వేధింపులకు గురి చేసింది. అదే సమయంలో గ్రామీణ ఉపాధి హామీ మొదలైన సంక్షేమ విధానాలకు సంబంధించి పౌర సమాజ బృందాల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నది. మరి ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మెజారిటీ వాద హిందూత్వ ఎజెండాకు అనుకూలంగా వ్యవహరించని, ప్రధానమంత్రి వ్యక్తిపూజకు సహకరించని పౌర సమాజ బృందాలు, సంఘాలు వేటినీ ఏ మాత్రం విశ్వసించడం లేదు. పౌర సమాజం పట్ల మోదీ ప్రభుత్వ భీతికి కారణమేమిటి? తన పాలన తీరుతెన్నుల స్వతంత్ర, నిశిత పరిశీలనల పట్ల ఉన్న భయ సంకోచాలలో భాగమే ఆ భీతి అని చెప్పక తప్పదు. తత్కారణంగానే ప్రధానమంత్రి తాను అధికారంలోకి వచ్చింది మొదలు ఇంతవరకు ఒక్కసారి కూడా విలేఖర్ల సమావేశంలో పాల్గొనలేదు. ఇప్పటికీ సాపేక్షంగా స్వేచ్ఛాయుతంగా ఉన్న పత్రికారంగ సంస్థలపై ఆయన ప్రభుత్వం పలు విధాల దాడులు చేస్తోంది. గర్హనీయమైన ఉపా చట్టం కింద విద్యార్థి ఉద్యమాల క్రియాశీలురను, పాత్రికేయులను జైళ్లలో నిర్బంధిస్తోంది. బీజేపీయేతర పార్టీల నేతృత్వంలో ఉన్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నాయన్న సత్యాన్ని కూడా ఒప్పుకుని తీరాలి. తమ పాలన తీరుతెన్నులపై స్వతంత్ర అంచనాలను సహించడం లేదు. అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పౌర సమాజ సంఘాలను, ముఖ్యంగా తమ పార్టీ ఛత్రం కింద లేని వాటిని ఏ మాత్రం ప్రోత్సహించడం లేదు. బెంగాలలో సిపిఎం, టిఎమ్‌సి ప్రభుత్వాలు, తమిళనాడులో అన్నా డిఎంకె, డిఎంకె ప్రభుత్వాలు, ఆంధ్రలో వైఆర్ఎస్, తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వాలలో ఏ ఒక్కటీ అందుకు మినహాయింపు కాదు.

# ఎన్నికల రాజకీయాల్లో భగ్నమైన మహిళ కల

పల్లె వెలుగు ఏప్రిల్ 23

‘ఈ బిల్లు పాసవుతుందంటారా.. మా బాస్ ఒకటికి రెండుసార్లు అడుగుతున్నారు’ అని ఒక మిత్రపక్ష ఎంపీ గతవారం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూను అడిగారు. ‘ఆ అనుమానం మీకు ఎందుకు వస్తోంది? నరేంద్ర మోదీ... ‘ఈ బిల్లు పాసవుతుందంటారా.. మా బాస్ ఒకటికి రెండుసార్లు అడుగుతున్నారు’ అని ఒక మిత్రపక్ష ఎంపీ గతవారం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూను అడిగారు. ‘ఆ అనుమానం మీకు ఎందుకు వస్తోంది? నరేంద్ర మోదీ ప్రధానిగా ఉండగా ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్నది సాధించి తీరుతారు. తెరవెనుక చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అనేకమంది మన వైపు మొగ్గు చూపుతారు. చూస్తూ ఉండండి’ అని ఆయన సదరు నేతకు చెప్పారు. ‘అంతేకాదు, నేనే మీ బాస్‌తో మాట్లాడతా’ అని స్వయంగా తానే ఫోన్ చేసి ‘బిల్లు పాసవడానికి ఎలాంటి అడ్డంకులు లేవు’ అని చెప్పారు. దీంతో ఆ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మహిళలను పిలిచి సంబరాలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు.అసలు బిల్లు ఆమోదం పొందదేమోనన్న అభిప్రాయం ప్రధానమంత్రికి కూడా ఉన్నట్లు కనిపించలేదు. ఏప్రిల్ రెండో వారం నుంచే దేశవ్యాప్తంగా మహిళలను ఢిల్లీకి రప్పించడం మొదలు పెట్టారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్ని రాష్ట్రాల అధ్యక్షుల్ని, ముఖ్యమైన నేతల్ని పిలిపించి రాష్ట్రాల్లో మహిళా సదస్సులు నిర్వహించాలని, మహిళా రిజర్వేషన్‌పై విలేఖరుల సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. విజ్ఞాన్ భవన్‌లో మహిళలతో ఒక పెద్ద సదస్సు నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించారు. తమ పార్టీకి చెందిన మహిళల్లో ముఖ్య నేతలందర్నీ కేంద్ర కార్యాలయానికి రప్పించి ప్రజల్లోకి వెళ్లేందుకు, మీడియాతో మాట్లాడేందుకు శిక్షణ నిప్పించారు. ఏఏ రాష్ట్రాలలో ఎన్నెన్ని సీట్లు పెరుగుతాయో డాక్యుమెంట్లు తయారు చేసి పంపిణీ చేశారు. చివరకు లోక్‌సభ గ్యాలరీలను మహిళా ప్రజాప్రతినిధులతో నింపేశారు. దేశ రాజధాని, పార్లమెంట్ ప్రాంగణం అంతా మహిళలతో కళకళలాడిపోయింది. చాలామంది మహిళలు ఇక తాము కూడా త్వరలో సభలో ప్రవేశిస్తామని కలలు కన్నారు. కొందరు తమకు సీట్లను కూడా నిర్ణయించుకున్నారు. మహిళా రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొంది ఉంటే దేశవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఊపు తెప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, బీజేపీ ఎన్ని సన్నాహాలు చేసి ఉండేవో! కానీ, ఏప్రిల్ 16న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే ప్రతిపక్షాలు సంఘటితంగా ఉన్నట్లు స్పష్టమైంది. ప్రతిపక్షాలను తమ వైపునకు తిప్పుకునేందుకు, గైర్హాజరు చేయించేందుకు తెర వెనుక ప్రయత్నాలు ముమ్మరంగా జరిగాయి. ‘ఈ బిల్లు వీగిపోతే ప్రతిపక్షాలను మహిళలు క్షమించరు’ అని మోదీ హెచ్చరించాల్సి వచ్చింది. అసలు ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల నుంచి ప్రతిపక్ష ఎంపీలు ఈ సమావేశాలకు రాగలరా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. నిజానికి పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఈసారి గతంలో ఎన్నడూ లేనంత గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. ఆ పార్టీ ఎంపీలంతా ప్రచారంలో మునిగి ఉన్నారు. ప్రతిపక్షాలు ఎంత సంఘటితంగా ఉండాలనుకున్నా ఓటింగ్‌కు ఏడుగురు తృణమూల్ ఎంపీలు గైర్హాజరు కావల్సి వచ్చింది. అయినప్పటికీ లోక్‌సభలో రెండింట మూడోవంతు మెజారిటీకి, ఎన్డీఏ సంఖ్యా బలానికి ఎంతో తేడా ఉండడంతో రాజ్యాంగ సవరణ వీగిపోక తప్పలేదు. కర్ణుడి చావుకు లక్ష కారణాలున్నట్లు ఈ బిల్లు వీగిపోవడానికి కూడా ఎన్నో కారణాలున్నాయి. ఎంతో చరిత్రాత్మకమైన ఘట్టం అనుకున్నది ఇలా చివరకు ఒక ప్రహసనంగా ఎందుకు తేలిపోవల్సి వచ్చింది? 2023లో మహిళా రిజర్వేషన్ కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఆమోదించినప్పుడు ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాయి? అసలు ఆ రాజ్యాంగ సవరణ బిల్లును మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఒకవేళ మార్చాలనుకుంటే దానిపై కూడా ఏకాభిప్రాయం సాధించేందుకు ఎందుకు ప్రయత్నాలు జరగలేదు? 2029లో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలనుకుంటే ఇంకా మూడేళ్ల సమయం ఉన్నది. అందుకోసం బడ్జెట్ సమావేశాలనే పొడిగించి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చింది? మోదీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బెంగాల్ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో మహిళలను తమ వైపునకు తిప్పుకునేందుకు మహిళా రిజర్వేషన్ పేరుతో







పావులు కదిపారా? అటువంటప్పుడు ఆ రిజర్వేషన్‌కూ సీట్ల పెంపునకూ ముడిపెట్టి రాజ్యాంగ సవరణ బిల్లును తేవాల్సిన అవసరం ఏమిటి? ఉత్తరప్రదేశ్‌లో సీట్ల పెంపు వల్ల సమాజ్‌వాది పార్టీకి కూడా ప్రయోజనం కనుక ఆ పార్టీని తమ వైపునకు తిప్పుకునేందుకే ఈ మేరకు ప్రభుత్వం వ్యూహం పన్నిందా? డీలిమిటేషన్ బిల్లులో జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పడం, 50శాతం సీట్ల పెంపు ప్రతిపాదన లేకపోవడం, ఉత్తరాది దక్షిణాదికి మధ్య వ్యత్యాసాలు పెరుగుతాయన్న చర్చ ప్రబలడం అనుమానాలకు దారితీస్తుందని ప్రభుత్వం ముందుగా ఊహించలేదా? చివరి నిమిషంలో బిల్లును మారుస్తామని హోంమంత్రి అమిత్ షా చెప్పినా ప్రతిపక్షాలు ఒప్పుకోలేదంటే అధికార పక్షానికీ, విపక్షాలకూ మధ్య ఒకర్నొకరు విశ్వసించలేని శత్రుభావం ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. 2011 జనగణనను ఆధారంగా తీసుకోవడం ఓబీసీలను విస్మరించేందుకే అన్న చర్చ జరుగుతుందని కూడా ప్రభుత్వం ఊహించినట్లు కనపడలేదు. మన దేశంలో తక్షణ ప్రయోజనాలకోసం ఆడే రాజకీయాలు, ప్రచారార్భాటాల వల్ల ఒక్కోసారి మహిళలకు ప్రాతినిధ్యం వంటి అవసరమైన నిర్ణయాలు కూడా వెనక్కి వెళ్లక తప్పదు. పార్లమెంట్ సమావేశాలు ముగిసినప్పటికీ మహిళా రిజర్వేషన్‌పై అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య వాగ్యుద్ధం ఆగలేదు. బిల్లు వీగిపోవడానికి ప్రతిపక్షాలను తీవ్రంగా విమర్శిస్తూ ప్రధాని మోదీ ఏకంగా దూరదర్శన్‌లో ప్రసంగించారు. అలా చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని ప్రతిపక్షాలు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశాయి. మోదీ లాంటి మేరునగ ధీరుడిని సీఈసీ ప్రశ్నిస్తారని ఊహించడం వారి అమాయకత్వం. ప్రశ్నించదలచుకుంటే మహిళా రిజర్వేషన్ కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడాన్నే ప్రశ్నించాలి. నిజంగా మోదీ అనుకున్నట్లు బెంగాల్ ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున బీజేపీవైపు మొగ్గు చూపితే ఆ పార్టీ ఘన విజయం సాధించక తప్పదు. బెంగాల్‌లో ఈసారి 2 లక్షల మంది మహిళా ఓటర్లు పెరిగారు. 6.75 కోట్ల మంది ఓటర్లలో 3.44 కోట్ల మంది మహిళలే. అంతేగాక గత ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. గత ఎన్నికల్లో 88శాతం మహిళలు ఓటు వేశారు. బెంగాల్‌లోనే కాదు, మొత్తం దేశవ్యాప్తంగా మహిళల ఓటు శాతం పురుషుల ఓటు శాతం కంటే ఎక్కువగా పెరుగుతోంది. అనేక రాష్ట్రాల్లో మహిళలను దృష్టిలో ఉంచుకుని పథకాలను ప్రకటించడం ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రయోజనం చేకూర్చింది. అందువల్ల మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ నుంచి మహిళా ఓటర్లను బీజేపీ వైపునకు తిప్పుకోవడం కోసం మహిళా రిజర్వేషన్‌ను మోదీ పాచికగా విసిరారనడంలో ఎవరికీ సందేహం లేదు. నిజానికి దేశంలో అన్ని పార్టీల కన్నా ఎక్కువగా మమతా బెనర్జీ మహిళలకు అధిక ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు. ఆ పార్టీలో ఇప్పటికే 33శాతం మేరకు మహిళలకు ప్రాతినిధ్యం లభిస్తోంది. 29 మంది తృణమూల్ ఎంపీల్లో 11 మంది మహిళలే. మమతా బెనర్జీ మంత్రిమండలిలో కూడా 20శాతం మహిళలే. తృణమూల్ ఈసారి 52 మంది మహిళలకు సీట్లు ఇచ్చింది. ఇది అన్ని పార్టీల్లో మహిళలకిచ్చిన సీట్లకంటే ఎక్కువే. మహిళల కోసం మమతా బెనర్జీ అమలు చేస్తున్న కన్యశ్రీ ప్రకల్ప, లక్ష్మీ బంధార్ వంటి పథకాలు కూడా జనాదరణ పొందాయి. అందువల్ల మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలను బీజేపీ తమ వైపునకు తిప్పుకోగలదా అన్నది చర్చనీయాంశం. కానీ బీజేపీ గెలిస్తే మాత్రం మహిళల వల్లే గెలిచామని చెప్పుకోవడానికి ఆస్కారం ఉన్నది. మహిళల కంటే ఎక్కువగా బీజేపీ ఈసారి హిందూ మెజారిటీ సీట్లపై దృష్టి సారించింది. పశ్చిమ బెంగాల్లోని 294 సీట్లలో కేవలం 234 సీట్లలోనే 40శాతం కంటే తక్కువ ముస్లింలు ఉన్నారు. ఈ సీట్లలోనే బీజేపీ గత ఎన్నికల్లో 77 సీట్లను గెలిచింది. 1977 కంటే ముందు ముస్లింలు కాంగ్రెస్‌కు, ఆ తర్వాత 2006 వరకు వామపక్షాలకు, 2006 నుంచి తృణమూల్‌కు మద్దతునిస్తున్నారు. మమత రాజకీయ విజయానికి వారే ప్రధాన కారణం. 2014 వరకు పశ్చిమ బెంగాల్‌లో ఉనికిలోనే లేని బీజేపీ 2014 లోక్‌సభ ఎన్నికల్లో 17శాతం ఓట్లు గెలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. ఈ ఏడేళ్లలో ఈ శాతం పెద్దగా మారలేదు. తృణమూల్‌కూ, బీజేపీకి దాదాపు అయిదు శాతం ఓట్ల తేడా మాత్రమే ఉన్నది. ఈ శాతాన్ని అధిగమించాలంటే హిందూ ఓట్లు సంఘటితం కావడం అవసరం. ప్రతిపాదన లేకపోవడం, ఉత్తరాది దక్షిణాదికి మధ్య వ్యత్యాసాలు పెరుగుతాయన్న చర్చ ప్రబలడం అనుమానాలకు దారితీస్తుందని ప్రభుత్వం ముందుగా ఊహించలేదా? చివరి నిమిషంలో బిల్లును మారుస్తామని హోంమంత్రి అమిత్ షా చెప్పినా ప్రతిపక్షాలు ఒప్పుకోలేదంటే అధికార పక్షానికీ, విపక్షాలకూ మధ్య ఒకర్నొకరు విశ్వసించలేని శత్రుభావం ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. 2011 జనగణనను ఆధారంగా తీసుకోవడం ఓబీసీలను విస్మరించేందుకే అన్న చర్చ జరుగుతుందని కూడా ప్రభుత్వం ఊహించినట్లు కనపడలేదు. మన దేశంలో తక్షణ ప్రయోజనాలకోసం ఆడే రాజకీయాలు, ప్రచారార్భాటాల వల్ల ఒక్కోసారి మహిళలకు ప్రాతినిధ్యం వంటి అవసరమైన నిర్ణయాలు కూడా వెనక్కి వెళ్లక తప్పదు. పార్లమెంట్ సమావేశాలు ముగిసినప్పటికీ మహిళా రిజర్వేషన్‌పై అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య వాగ్యుద్ధం ఆగలేదు. బిల్లు వీగిపోవడానికి ప్రతిపక్షాలను తీవ్రంగా విమర్శిస్తూ ప్రధాని మోదీ ఏకంగా దూరదర్శన్‌లో ప్రసంగించారు. అలా చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని ప్రతిపక్షాలు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశాయి. మోదీ లాంటి మేరునగ ధీరుడిని సీఈసీ ప్రశ్నిస్తారని ఊహించడం వారి అమాయకత్వం. ప్రశ్నించదలచుకుంటే మహిళా రిజర్వేషన్ కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడాన్నే ప్రశ్నించాలి. నిజంగా మోదీ అనుకున్నట్లు బెంగాల్ ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున బీజేపీవైపు మొగ్గు చూపితే ఆ పార్టీ ఘన విజయం సాధించక తప్పదు. బెంగాల్‌లో ఈసారి 2 లక్షల మంది మహిళా ఓటర్లు పెరిగారు. 6.75 కోట్ల మంది ఓటర్లలో 3.44 కోట్ల మంది మహిళలే. అంతేగాక గత ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. గత ఎన్నికల్లో 88శాతం మహిళలు ఓటు వేశారు. బెంగాల్‌లోనే కాదు, మొత్తం దేశవ్యాప్తంగా మహిళల ఓటు శాతం పురుషుల ఓటు శాతం కంటే ఎక్కువగా పెరుగుతోంది. అనేక రాష్ట్రాల్లో మహిళలను దృష్టిలో ఉంచుకుని పథకాలను ప్రకటించడం ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రయోజనం చేకూర్చింది. అందువల్ల మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ నుంచి మహిళా ఓటర్లను బీజేపీ వైపునకు తిప్పుకోవడం కోసం మహిళా రిజర్వేషన్‌ను మోదీ పాచికగా విసిరారనడంలో ఎవరికీ సందేహం లేదు. నిజానికి దేశంలో అన్ని పార్టీల కన్నా ఎక్కువగా మమతా బెనర్జీ మహిళలకు అధిక ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు. ఆ పార్టీలో ఇప్పటికే 33శాతం మేరకు మహిళలకు ప్రాతినిధ్యం లభిస్తోంది. 29 మంది తృణమూల్ ఎంపీల్లో 11 మంది మహిళలే. మమతా బెనర్జీ మంత్రిమండలిలో కూడా 20శాతం మహిళలే. తృణమూల్ ఈసారి 52 మంది మహిళలకు సీట్లు ఇచ్చింది. ఇది అన్ని పార్టీల్లో మహిళలకిచ్చిన సీట్లకంటే ఎక్కువే. మహిళల కోసం మమతా బెనర్జీ అమలు చేస్తున్న కన్యశ్రీ ప్రకల్ప, లక్ష్మీ బంధార్ వంటి పథకాలు కూడా జనాదరణ పొందాయి. అందువల్ల మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలను బీజేపీ తమ వైపునకు తిప్పుకోగలదా అన్నది చర్చనీయాంశం. కానీ బీజేపీ గెలిస్తే మాత్రం మహిళల వల్లే గెలిచామని చెప్పుకోవడానికి ఆస్కారం ఉన్నది. మహిళల కంటే ఎక్కువగా బీజేపీ ఈసారి హిందూ మెజారిటీ సీట్లపై దృష్టి సారించింది. పశ్చిమ బెంగాల్లోని 294 సీట్లలో కేవలం 234 సీట్లలోనే 40శాతం కంటే తక్కువ ముస్లింలు ఉన్నారు. ఈ సీట్లలోనే బీజేపీ గత ఎన్నికల్లో 77 సీట్లను గెలిచింది. 1977 కంటే ముందు ముస్లింలు కాంగ్రెస్‌కు, ఆ తర్వాత 2006 వరకు వామపక్షాలకు, 2006 నుంచి తృణమూల్‌కు మద్దతునిస్తున్నారు. మమత రాజకీయ విజయానికి వారే ప్రధాన కారణం. 2014 వరకు పశ్చిమ బెంగాల్‌లో ఉనికిలోనే లేని బీజేపీ 2014 లోక్‌సభ ఎన్నికల్లో 17శాతం ఓట్లు గెలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. ఈ ఏడేళ్లలో ఈ శాతం పెద్దగా మారలేదు. తృణమూల్‌కూ, బీజేపీకి దాదాపు అయిదు శాతం ఓట్ల తేడా మాత్రమే ఉన్నది. ఈ శాతాన్ని అధిగమించాలంటే హిందూ ఓట్లు సంఘటితం కావడం అవసరం.వీరిలో హిందూ మహిళల ఓట్లు మరీ ముఖ్యం.

# తవ్వినోడికి తవ్వినంత

- గడువు ముగిసినా కొనసాగుతున్న తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- అటువైపు చూడని అధికారులు



విజయనగరం/జామి, ఏప్రిల్ 23

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉంటుంది జామి. మండల కేంద్రం కావడం, జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండడంతో ఇక్కడ భూముల ధరలు కూడా ఎక్కువే. జామి గ్రామం సర్వే నెంబర్ 394లో ఉన్న మాధవరాయమెట్టపై జరుగుతున్న అక్రమ తవ్వకాలు. జామి మాధవరాయ మెట్టపై ఇష్టారాజ్యంగా మైనింగ్. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉంటుంది జామి. మండల కేంద్రం కావడం, జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండడంతో ఇక్కడ భూముల ధరలు కూడా ఎక్కువే. మరోవైపు గృహ నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండడంతో మట్టి, గ్రావెల్‌కు కూడా విపరీతమైన గిరాకీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో జామిలోని మాధవరాయమెట్టపై అక్రమార్కుల కన్నుపడింది. అధికారిక అనుమతులు తీసుకున్నామని కొందరు, మాకెంటి అడ్డు అని మరికొందరు మెట్టను తవ్వేస్తున్నారు. తవ్వినోడికి తవ్వినంత అన్నట్లు పెద్ద ఎత్తున మట్టి, గ్రావెల్, కంకరను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. మాధవరాయమెట్ట దాదాపు 38.37 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. సర్వేనెంబర్ 394/1,2,3లో ఒక హెక్టారులో మూడేళ్ల పాటు మైనింగ్ చేసుకునేందుకు గతంలో చిప్పాడ అప్పారావు అనే వ్యక్తి అనుమతి తీసుకున్నారు. అయితే, ఈ గడువు ముగిసినా మైనింగ్ తవ్వకాలు మాత్రం ఆగడం లేదు. అప్పారావు చనిపోయినా ఆయన పేరుతోనే కొంతమంది మైనింగ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా తవ్వేసి మెట్టను గుల్ల చేస్తున్నారు. తవ్వకాల కోసం నిషేధిత పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. జిలిటెన్ స్టిక్స్ తెచ్చి కొండపై భారీగా బ్లాస్టింగ్స్ చేస్తున్నారు. దీంతో క్వారీకి సమీపంలో మేతకు వచ్చే మూగజీవాలపై రాళ్లుపడి మృత్యువాత పడుతున్నాయి. సమీప నివాసితులు సైతం తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తవ్వకాలతో మెట్టపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఆ గోతుల్లో నీరు చేరడంతో పిల్లలు ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న పలు క్వారీలు, క్రషర్లు కూడా గడువు కాలం ముగిసినా రెన్యువల్ చేసుకోవడం లేదు. అనుమతులు లేకుండా క్వారీయింగ్ చేయడం వల్ల క్రషర్లు, క్వారీల యాజమాన్యాలకు పెద్దఎత్తున లాభం కలుగుతుండగా ప్రభుత్వ ఖజానాకు మాత్రం గండిపడుతుంది. – జొన్నాడ టోల్‌గేట్ సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఓ క్వారీని కూడా అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాత్రుళ్లు బ్లాస్టింగ్ చేస్తుండడంతో రహదారిపైకి రాళ్లు వచ్చిపడుతున్నాయి. వ్యవసాయ భూముల్లో సైతం రాళ్లు పడుతుండడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. అక్రమ మైనింగ్ జరుగుతుందని రైతులు, గ్రామస్థులు ఇటీవల అధికారులకు సమాచారం అందించారు. వారు వచ్చి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు. అయితే, రాజకీయ ఒత్తిడితో ఆ ట్రాక్టర్లను సాయంత్రానికే విడిచిపెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మైన్స్, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌కు చెంప పెట్టు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ -23 పల్లె వెలుగు

కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ సర్కార్‌కు చెంప పెట్టు అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులను రాజకీయంగా దెబ్బతీయాలనే చూసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలకు హైకోర్టు తీర్పు గట్టిగా చెప్ప పెట్టులాంటిదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ సర్కార్‌కు చెంప పెట్టు అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులను రాజకీయంగా దెబ్బతీయాలనే చూసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలకు హైకోర్టు తీర్పు గట్టిగా చెప్ప పెట్టులాంటిదని విమర్శించారు. సమావేశంలో గుండి సర్పంచ్ రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, సర్పంచ్ పోచయ్య, ఉప సర్పంచ్ లక్ష్మి, కౌన్సిలర్లు సలాంబీన్ అహ్మద్, నాగజ్యోతి, నాయకులు అలీబీన్ అహ్మద్, అహ్మద్, నిసార్, నారాయణ, బలరాం, శ్రావణ్, నాగరాజు, రవి, ఖాసీం, ఉమారాణి, అన్సార్, దిలీప్, భీమేష్, మల్లేష్ పాల్గొన్నారు. ఇప్పటికైనా మాజీ సీఎంపై ఆరోపణలు మానుకోవాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యామండలిపై వ్యవస్థీకృత దాడి

పల్లె వెలుగు ఏప్రిల్ 23

మన దేశంలో 1986లో జాతీయ విద్యావిధానాన్ని ప్రకటించినప్పుడు యూజీసీ నుంచి కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉన్నత విద్యలో ప్రమాణాలను మరింతగా పెంచడం కోసం, ఆయా రాష్ట్రాలు ఉన్నత విద్యా మండళ్లను ఏర్పాటు...మన దేశంలో 1986లో జాతీయ విద్యావిధానాన్ని ప్రకటించినప్పుడు యూజీసీ నుంచి కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉన్నత విద్యలో ప్రమాణాలను మరింతగా పెంచడం కోసం, ఆయా రాష్ట్రాలు ఉన్నత విద్యా మండళ్లను ఏర్పాటు చేయాలనేది నాటి విద్యా విధానంలోని ఒక మౌలిక సూచన. కేంద్రం నుంచి ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేయమని సూచన వచ్చిందే తడవుగా, ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1988 విద్యా చట్టం ద్వారా దేశంలో మొదటి 'రాష్ట్ర ఉన్నత విద్యామండలి'ని స్థాపించారు. తరువాత దాదాపు 16 రాష్ట్రాలలో ఉన్నత విద్యామండళ్లు యూజీసీ సూచన మేరకు ఏర్పడి, సమర్థంగా పనిచేస్తున్నాయి. రాష్ట్రాలలో విద్యారంగంలో, విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో రాష్ట్ర ఉన్నత విద్యామండళ్ల ప్రాధాన్యం ఉంది.(యూజీసీ సూచన మేరకు ఏర్పడ్డ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారాలను తగ్గించడం, కొన్నింటిని కొత్తగా ఏర్పడే కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు బదిలీ చేయడం, డైరెక్టరేట్ ఆఫ్ సాంకేతిక విద్యను, కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్‌ను ఏకీకరణ చేయడం వల్ల స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని చెప్పడం హాస్యాస్పదం. 1986 చట్టం ద్వారా ఏర్పడిన, విద్యావేత్తలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి విధులు, అధికార బాధ్యతలను విద్యారంగంలో అనుభవం లేని జూనియర్ ఐఏఎస్ అధికారి బాధ్యతలు నిర్వహించే కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు అధికారాలను బదిలీ చేయడం ఎంతవరకు సమంజసం? ఉన్నత విద్యామండలి అధికారాలను జీవో ఎంఎస్ నెం.3 అధిక్రమణ చేయడం ఎంతవరకు సబబు? ఇవన్నీ పరిశీలిస్తే, ప్రస్తుత విద్యాశాఖ కార్యదర్శి ఆ శాఖా మంత్రిని తప్పుదోవపట్టిస్తున్నారనడంలో సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి శాఖలను 'ఫంక్షనల్ ఇంటిగ్రేషన్' (క్రియాత్మక ఏకీకరణ) పేరుతో పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపీఎస్‌సీహెచ్‌ఈ) సంస్థాగత వారసత్వాన్ని, విద్య స్వయంప్రతిపత్తిని క్రమపద్ధతిలో నిర్వీర్యం చేయడమే. దివంగత ఎన్టీ రామారావు మానసపుత్రికగా ఏర్పాటైన ఏపీఎస్‌సీహెచ్‌ఈ... ప్రభుత్వం, యూజీసీ, విశ్వవిద్యాలయాల మధ్య ఒక వారధిగా నిలిచే ఒక మార్గదర్శక సంస్థ. ఈ సంస్థ కార్యనిర్వాహక అధికారాలను తొలగించి, కొత్తగా ఏర్పాటు చేయబోయే 'కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' (సీహెచ్‌ఈ) కిందకు తీసుకురావడం ద్వారా, కేంద్రీకృత బ్యూరోక్రాటిక్ నియంత్రణ కోసం లక్షలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తును, స్వయంప్రతిపత్తిని ప్రభుత్వం పణంగా పెడుతోంది. దశాబ్దాలుగా ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ, ప్రవేశాల పర్యవేక్షణతో పాటు ఏకీకృత విద్యా క్యాలెండర్‌ను పర్యవేక్షిస్తూ విద్యా ప్రమాణాల సంరక్షకుడిగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ అగ్రగామిగా ఉంది. మండలి అధికారాలు చట్టానికి అతీతంగా ఉన్నాయని, ఉన్నత విద్య రాజకీయమయం కాకుండా అడ్డుపడుతున్న ఈ సంస్థను నిర్వీర్యం చేసే ఒక కుట్రపూరిత ప్రయత్నం జరుగుతోంది. ఉన్నత విద్యామండలి విద్యాపరమైన నాయకత్వానికి ప్రతీక అయితే, కమిషనరేట్ అనేది కేవలం ఒక పరిపాలనాపరమైన ఆధిపత్యానికి నిదర్శనం. విద్యావేత్తలతో కూడిన కౌన్సిల్ నుంచి కార్యనిర్వాహక అధికారాలను తొలగించి, ఒకే ఒక్క కమిషనర్ (ఐఏఎస్ అధికారి) చేతుల్లో పెట్టడం ద్వారా ఉన్నత విద్యలోని లోతుపాతులను, సున్నితమైన అంశాలను అర్థం చేసుకునే పరిణతి గానీ, విద్యాపరమైన పరిజ్ఞానం గానీ లేని బ్యూరోక్రాట్ల చేత విద్యా సంబంధిత నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వాన్ని కొందరు అధికారులు తప్పుదోవ పట్టించి 'ఏకీకరణ' అంటేనే 'సమర్థత' అని నమ్మబలుకుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కానీ వాస్తవానికి, ఈ ప్రణాళిక రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఉన్నత విద్య అనేది సామాజిక పురోగతికి ఇంధనం వంటిది. నాణ్యతా ప్రమాణాలు, దూరదృష్టితో కూడిన ప్రణాళికలను పర్యవేక్షించే విద్యామండలిని బలహీనపరిస్తే, అది ఆ డిగ్రీ




విలువనే పతనం చేస్తుంది. ఉన్నత విద్యామండలిని కేవలం చట్టబద్ధమైన సలహా సంస్థగా మార్చటం సరికాదు. ఈ పునర్వ్యవస్థీకరణ ఏపీఎస్‌సీహెచ్‌ఈని కేవలం నాణ్యతా పర్యవేక్షణకు మాత్రమే పరిమితం చేయదు, దానిని పూర్తిగా మూలన పడేస్తుంది. అడ్మిషన్లు, అనుమతులు, ఆర్థిక వ్యవహారాలన్నీ కమిషనరేట్ చేతుల్లోకి వెళ్తే, మండలి కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. ఇది ఎన్టీఆర్ ఆశయాలను వమ్ముచేయడమే కాకుండా, 35 ఏళ్ల విద్యా పురోగతిని వెనక్కి నెట్టేసే తిరోగమన చర్య. అడ్మినిస్ట్రేటర్ల స్వార్థ ప్రయోజనాల కోసం విద్యా సంస్థల సమగ్రతను బలిపెట్టకుండా, ఏపీఎస్‌సీహెచ్‌ఈని మరింత బలోపేతం చేయాలి. ఉన్నత విద్యా వ్యవస్థ స్తంభించిపోకుండా ఉండాలంటే, విద్యార్థుల ప్రయోజనాలను, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని కాపాడే మేధోపరమైన రక్షణ కవచంగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ కొనసాగాలి. కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో విద్యావేత్తలతో ఆ శాఖ మంత్రి క్షుణ్ణంగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవటం ఉన్నత విద్యారంగానికి మంచిది. బ్యూరోక్రాటిక్ నియంత్రణ కోసం లక్షలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తును, స్వయంప్రతిపత్తిని ప్రభుత్వం పణంగా పెడుతోంది. దశాబ్దాలుగా ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ, ప్రవేశాల పర్యవేక్షణతో పాటు ఏకీకృత విద్యా క్యాలెండర్‌ను పర్యవేక్షిస్తూ విద్యా ప్రమాణాల సంరక్షకుడిగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ అగ్రగామిగా ఉంది. మండలి అధికారాలు చట్టానికి అతీతంగా ఉన్నాయని, ఉన్నత విద్య రాజకీయమయం కాకుండా అడ్డుపడుతున్న ఈ సంస్థను నిర్వీర్యం చేసే ఒక కుట్రపూరిత ప్రయత్నం జరుగుతోంది. ఉన్నత విద్యామండలి విద్యాపరమైన నాయకత్వానికి ప్రతీక అయితే, కమిషనరేట్ అనేది కేవలం ఒక పరిపాలనాపరమైన ఆధిపత్యానికి నిదర్శనం. విద్యావేత్తలతో కూడిన కౌన్సిల్ నుంచి కార్యనిర్వాహక అధికారాలను తొలగించి, ఒకే ఒక్క కమిషనర్ (ఐఏఎస్ అధికారి) చేతుల్లో పెట్టడం ద్వారా ఉన్నత విద్యలోని లోతుపాతులను, సున్నితమైన అంశాలను అర్థం చేసుకునే పరిణతి గానీ, విద్యాపరమైన పరిజ్ఞానం గానీ లేని బ్యూరోక్రాట్ల చేత విద్యా సంబంధిత నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వాన్ని కొందరు అధికారులు తప్పుదోవ పట్టించి 'ఏకీకరణ' అంటేనే 'సమర్థత' అని నమ్మబలుకుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కానీ వాస్తవానికి, ఈ ప్రణాళిక రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఉన్నత విద్య అనేది సామాజిక పురోగతికి ఇంధనం వంటిది. నాణ్యతా ప్రమాణాలు, దూరదృష్టితో కూడిన ప్రణాళికలను పర్యవేక్షించే విద్యామండలిని బలహీనపరిస్తే, అది ఆ డిగ్రీ విలువనే పతనం చేస్తుంది. ఉన్నత విద్యామండలిని కేవలం చట్టబద్ధమైన సలహా సంస్థగా మార్చటం సరికాదు. ఈ పునర్వ్యవస్థీకరణ ఏపీఎస్‌సీహెచ్‌ఈని కేవలం నాణ్యతా పర్యవేక్షణకు మాత్రమే పరిమితం చేయదు, దానిని పూర్తిగా మూలన పడేస్తుంది. అడ్మిషన్లు, అనుమతులు, ఆర్థిక వ్యవహారాలన్నీ కమిషనరేట్ చేతుల్లోకి వెళ్తే, మండలి కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. ఇది ఎన్టీఆర్ ఆశయాలను వమ్ముచేయడమే కాకుండా, 35 ఏళ్ల విద్యా పురోగతిని వెనక్కి నెట్టేసే తిరోగమన చర్య. అడ్మినిస్ట్రేటర్ల స్వార్థ ప్రయోజనాల కోసం విద్యా సంస్థల సమగ్రతను బలిపెట్టకుండా, ఏపీఎస్‌సీహెచ్‌ఈని మరింత బలోపేతం చేయాలి. ఉన్నత విద్యా వ్యవస్థ స్తంభించిపోకుండా ఉండాలంటే, విద్యార్థుల ప్రయోజనాలను, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని కాపాడే మేధోపరమైన రక్షణ కవచంగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ కొనసాగాలి. కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో విద్యావేత్తలతో ఆ శాఖ మంత్రి క్షుణ్ణంగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవటం ఉన్నత విద్యారంగానికి మంచిది.విద్యామండలి

విద్యాపరమైన నాయకత్వానికి ప్రతీక అయితే, కమిషనరేట్ అనేది కేవలం ఒక పరిపాలనాపరమైన ఆధిపత్యానికి నిదర్శనం. విద్యావేత్తలతో కూడిన కౌన్సిల్ నుంచి కార్యనిర్వాహక అధికారాలను తొలగించి, ఒకే ఒక్క కమిషనర్ (ఐఏఎస్ అధికారి) చేతుల్లో పెట్టడం ద్వారా ఉన్నత విద్యలోని లోతుపాతులను, సున్నితమైన అంశాలను అర్థం చేసుకునే పరిణతి గానీ, విద్యాపరమైన పరిజ్ఞానం గానీ లేని బ్యూరోక్రాట్ల చేత విద్యా సంబంధిత నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వాన్ని కొందరు అధికారులు తప్పుదోవ పట్టించి 'ఏకీకరణ' అంటేనే 'సమర్థత' అని నమ్మబలుకుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కానీ వాస్తవానికి, ఈ ప్రణాళిక రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఉన్నత విద్య అనేది సామాజిక పురోగతికి ఇంధనం వంటిది. నాణ్యతా ప్రమాణాలు, దూరదృష్టితో కూడిన ప్రణాళికలను పర్యవేక్షించే విద్యామండలిని బలహీనపరిస్తే, అది ఆ డిగ్రీ విలువనే పతనం చేస్తుంది. ఉన్నత విద్యామండలిని కేవలం చట్టబద్ధమైన సలహా సంస్థగా మార్చటం సరికాదు. ఈ పునర్వ్యవస్థీకరణ ఏపీఎస్‌సీహెచ్‌ఈని కేవలం నాణ్యతా పర్యవేక్షణకు మాత్రమే పరిమితం చేయదు, దానిని పూర్తిగా మూలన పడేస్తుంది. అడ్మిషన్లు, అనుమతులు, ఆర్థిక వ్యవహారాలన్నీ కమిషనరేట్ చేతుల్లోకి వెళ్తే, మండలి కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. ఇది ఎన్టీఆర్ ఆశయాలను వమ్ముచేయడమే కాకుండా, 35 ఏళ్ల విద్యా పురోగతిని వెనక్కి నెట్టేసే తిరోగమన చర్య. అడ్మినిస్ట్రేటర్ల స్వార్థ ప్రయోజనాల కోసం విద్యా సంస్థల సమగ్రతను బలిపెట్టకుండా, ఏపీఎస్‌సీహెచ్‌ఈని మరింత బలోపేతం చేయాలి. బ్యూరోక్రాటిక్ నియంత్రణ కోసం లక్షలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తును, స్వయంప్రతిపత్తిని ప్రభుత్వం పణంగా పెడుతోంది. దశాబ్దాలుగా ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ, ప్రవేశాల పర్యవేక్షణతో పాటు ఏకీకృత విద్యా క్యాలెండర్‌ను పర్యవేక్షిస్తూ విద్యా ప్రమాణాల సంరక్షకుడిగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ అగ్రగామిగా ఉంది. మండలి అధికారాలు చట్టానికి అతీతంగా ఉన్నాయని, ఉన్నత విద్య రాజకీయమయం కాకుండా అడ్డుపడుతున్న ఈ సంస్థను నిర్వీర్యం చేసే ఒక కుట్రపూరిత ప్రయత్నం జరుగుతోంది. ఉన్నత విద్యామండలి విద్యాపరమైన నాయకత్వానికి ప్రతీక అయితే, కమిషనరేట్ అనేది కేవలం ఒక పరిపాలనాపరమైన ఆధిపత్యానికి నిదర్శనం. విద్యావేత్తలతో కూడిన కౌన్సిల్ నుంచి కార్యనిర్వాహక అధికారాలను తొలగించి, ఒకే ఒక్క కమిషనర్ (ఐఏఎస్ అధికారి) చేతుల్లో పెట్టడం ద్వారా ఉన్నత విద్యలోని లోతుపాతులను, సున్నితమైన అంశాలను అర్థం చేసుకునే పరిణతి గానీ, విద్యాపరమైన పరిజ్ఞానం గానీ లేని బ్యూరోక్రాట్ల చేత విద్యా సంబంధిత నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వాన్ని కొందరు అధికారులు తప్పుదోవ పట్టించి 'ఏకీకరణ' అంటేనే 'సమర్థత' అని నమ్మబలుకుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కానీ వాస్తవానికి, ఈ ప్రణాళిక రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఉన్నత విద్య అనేది సామాజిక పురోగతికి ఇంధనం వంటిది. నాణ్యతా ప్రమాణాలు, దూరదృష్టితో కూడిన ప్రణాళికలను పర్యవేక్షించే విద్యామండలిని బలహీనపరిస్తే, అది ఆ డిగ్రీ విలువనే పతనం చేస్తుంది. ఉన్నత విద్యామండలిని కేవలం చట్టబద్ధమైన సలహా సంస్థగా మార్చటం సరికాదు. ఈ పునర్వ్యవస్థీకరణ ఏపీఎస్‌సీహెచ్‌ఈని కేవలం నాణ్యతా పర్యవేక్షణకు మాత్రమే పరిమితం చేయదు, దానిని పూర్తిగా మూలన పడేస్తుంది. అడ్మిషన్లు, అనుమతులు, ఆర్థిక వ్యవహారాలన్నీ కమిషనరేట్ చేతుల్లోకి వెళ్తే, మండలి కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. ఇది ఎన్టీఆర్ ఆశయాలను వమ్ముచేయడమే కాకుండా, 35 ఏళ్ల విద్యా పురోగతిని వెనక్కి నెట్టేసే తిరోగమన చర్య. అడ్మినిస్ట్రేటర్ల స్వార్థ ప్రయోజనాల కోసం విద్యా సంస్థల సమగ్రతను బలిపెట్టకుండా, ఏపీఎస్‌సీహెచ్‌ఈని మరింత బలోపేతం చేయాలి. ఉన్నత విద్యా వ్యవస్థ స్తంభించిపోకుండా ఉండాలంటే, విద్యార్థుల ప్రయోజనాలను, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని కాపాడే మేధోపరమైన రక్షణ కవచంగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ కొనసాగాలి. కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో విద్యావేత్తలతో ఆ శాఖ మంత్రి క్షుణ్ణంగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవటం ఉన్నత విద్యారంగానికి మంచిది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com